సంపుటి : 18
సంచిక : 134
Vol : 18
Issue : 134

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్


# పీపుల్స్ డైరీ


సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, బుధవారం 22 జూలై 2026
Warangal, Wednesday 22 July 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00



WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859




## ఏపీలో పెరుగుతున్న కరోనా

కొత్త వేరియంట్‌గా గుర్తింపు...

ఇప్పటివరకు నలుగురు మృతి

ఆందోళన అవసరం లేదు

అప్రమత్తంగా ఉంటే చాలు..

సూచిస్తున్న వైద్య వర్గాలు

2లో



## మిషన్ కమలం వేగం..!

- రేపటి సమరానికి సన్నాహాలు
- తెలంగాణపై కాషాయ మంత్రం
- కాంగ్రెస్‌కు చెక్ పెట్టేలా పకడ్బందీ ప్లాన్
- బెంగాల్ ఫార్ములా అమలుకు యోచన
- కమలం వ్యూహకర్తల ఎంట్రీ!
- తెలంగాణపై సమగ్ర అధ్యయనం మరో?

**పీపుల్స్‌డైరీ-పొలిటికల్ బ్యూరో :** దక్షిణ భారత రాజకీయాలపై ప్రత్యేక దృష్టి సారించిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఇప్పుడు తెలంగాణను అత్యంత ప్రతిష్మాత్మక రాష్ట్రంగా భావిస్తోంది. రానున్న ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని పార్టీ అధిష్మానం ఇప్పటికే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ముఖ్యంగా దక్షిణాదిలో కాంగ్రెస్ మరింత బలపడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ ముందస్తు కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా తెలంగాణ కోసం ప్రత్యేక ఎన్నికల వ్యూహకర్తలను రంగంలోకి దింపడంతో పాటు, పశ్చిమ బెంగాల్‌లో అమలు చేసిన ఎన్నికల నమూనాను ఇక్కడ కూడా ప్రయోగించేందుకు సిద్ధమవుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

పార్టీ అంతర్గతంగా కూడా క్రమశిక్షణకు పెద్దపీట వేస్తోంది. నేతల మధ్య విభేదాలు పార్టీ ఎదుగుదలకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో అధిష్మానం కఠిన హెచ్చరికలు జారీ చేసినట్లు సమాచారం. వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి సమన్వయంతో పనిచేయాలని, లేకపోతే

(మిగతా 2లో...)

## మీ ఓటు పదిలమేనా..

» ఎస్ఐఆర్‌లో మీ పేరు నమోదైందా? » తెలుసుకోవాలనుకుంటున్నారా..

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : రాబోయే ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ ఎస్ఐ ఆర్ ప్రక్రియ నడుస్తోంది. ఇటీవలె అటు ఆంధ్రప్ర దేశ్, ఇటు తెలంగాణలో ఎస్ఐఆర్ గడువు ముగి యగా.. దాన్ని పొడిగిస్తూ.. కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు కూడా వెలువరించింది. ఈ క్రమంలోనే బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌వో) తమ వివరాలు నమోదు చేసిన తర్వాత కూడా చాలా మంది ఓటర్లలో ఒకే సందేహం నెలకొంది. తమ పేరు నిజంగా ఎస్ఐఆర్‌లో నమోదైందా.. లేదా. మన ఓటు



సురక్షితమేనా అని భయపడుతున్నారు. ఇలాంటి సందేహాలను నివృత్తి చేయడానికి ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎస్ఐఆర్ ప్రక్రియ ముగిసిన తర్వాత.. మీ వివరాలు, ఓటు సురక్షితమేనా లేదా అని తెలుసుకునేందుకు ఒక్క మెసేజ్ చేస్తే.. అన్ని విషయాలు తెలుస్తాయని పేర్కొంది. ఇందుకోసం కేవలం మన

(మిగతా 2లో...)



## ప్రకృతి ఒడిలో పరవళ్లు

బొగత జలపాతం ఉగ్రరూపం...

2లో

## ఘోర రోడ్డు ప్రమాదం..

» కూతురు సహా తల్లిదండ్రి మృతి » సంగారెడ్డి జిల్లాలో ఘటన

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : ఈ మధ్య కాలంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు క్షేమంగా ఇంటికి తిరిగివస్తారనే భరోసానే లేకుండా పోతుంది. ఎవరికి ఎప్పుడు ఏం జరుగుతుందో.. మృత్యువు ఎలా ముంచుకొస్తుందో తెలియని పరిస్థితులు నెలకొన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు జనాల గుండెల్లో వణకుపుట్టిస్తున్నాయి. తాజాగా మంగళవారం తెల్లవారుజామును సంగారెడ్డి జిల్లాలో ఇలాంటి ఘటనే



వెలుగు చూసింది. హైదరబాద్ నుంచి మహారాష్ట్రలోని నాందేడ్ వైపు వెళ్తున్న ఓ కారు సంగారెడ్డి జిల్లాలో ప్రమాదానికి గురైంది. కారు సరిగ్గా కల్వేర్ మండలం బాచేపల్లి వద్దకు రాగానే సడెన్‌గా ఓ బైక్ కారుకు ఎదురుగా వచ్చింది. అది చూసి కారు డ్రైవర్ వెంటనే బైక్‌ను తప్పించబోగా కారు అదుపుతప్పింది. దీంతో రోడ్డుపై కారు పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. (మిగతా 2లో...)

## టీచర్ల కోసం మరో టెట్

### నోటిఫికేషన్ రిలీజ్..

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, టీజీ టెట్ చైర్‌పర్సన్ ఈ నికోలస్ మంగళవారం విడుదల చేశారు. ఈ టెట్ పరీక్షలు ఈ ఏడాది సెప్టెంబర్ 7 నుంచి 11 వరకు సీబీటీ (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) విధానంలో నిర్వహించనున్నారు.

ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాల్లో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్లు, లాంగ్వేజ్ పండిట్లు ఈ పరీక్షలు రాయడానికి అర్హులు. అర్హులైన వారు పేపర్-1, పేపర్-2 పరీక్షల కోసం ఆన్‌లైన్‌లో జూలై 29 లోగా దరఖాస్తు చేసుకోవాలి. పేపర్-1 లేదా పేపర్-2 ఒక్క పేపర్ రాసేవారికి రూ. 750, రెండు పేపర్లు రాసేవారికి రూ. 1000 ఫీజు ఉంది. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు ఒక్కో పేపర్‌కు రూ. 700, రెండు రాస్తే రూ. 950 ఫీజు నిర్ణయించారు. ఇతర వివరాల కోసం వెబ్‌సైట్ https://schooledu.telangana.gov.in చూడవచ్చు. ప్రభుత్వ టీచర్ల కోసం ఏటా రెండు టెట్ నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నారు.

## రూ.200 కోట్లు...

| ఆరోగ్య శాఖ పనితీరు భేష్ | తెలంగాణకు కేంద్రం అదనపు నిధులు |
|---|---|

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి పెద్దపీట వేస్తోంది. ముఖ్యంగా మాతా శిశు ఆరోగ్య సంరక్షణ పైన కూడా ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల కంటే అసాధారణ పనితీరు చూపించి జాతీయ స్థాయిలో మెరుగైన గుర్తింపు సాధించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ క్రమంలో ఈ విజయానికి ఉత్సాహంగా కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. తెలంగాణ రాష్ట్రానికి 200 కోట్ల రూపాయల అదనపు నిధులను మంజూరు చేసినట్టు పేర్కొంది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్రం ప్రకటించిన ఈ అదనపు నిధులతో మాతా శిశు సంరక్షణ సేవలు మరింత బలపరచనున్నారు. అంతేకాదు మాతా శిశు సంరక్షణకు ఆధునిక వైద్య మౌలిక సదుపాయాలను విస్తరించడానికి వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపిక చేసిన ఆసుపత్రులలో నవజాత శిశు సంరక్షణ కోసం తీసుకునే చర్యలలో (మిగతా 2లో...)

## పేమెంట్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు




- ఇకపై ఇంటర్నెట్ కనెక్షన్ లేకుండానే పేమెంట్స్
- రెడీ అవుతున్న కొత్త ఫీచర్...
- మారుమూల ప్రాంతాల వారిని ఉపయోగకరం

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** దేశంలో డిజిటల్ పేమెంట్స్ సిస్టమ్‌లో మరో విప్లవాత్మక మార్పు రాబోతున్నది. ఇంటర్నెట్ కనెక్షన్ లేని ప్రాంతాల్లోనూ సులభంగా యూపీఐ చెల్లింపులు జరిపేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఒక కొత్త ఫీచర్‌ను అభివృద్ధి చేస్తున్నది. దీని ద్వారా యూజర్ ఫోన్, వ్యాపారి వద్ద ఉండే 'పాయింట్ ఆఫ్ సేల్ టెర్మినల్ రెండూ ఆఫ్‌లైన్‌లో ఉన్నప్పటికీ.. రూ.2,000 వరకు చెల్లింపులు చేయవచ్చు. ఈ సదుపాయాన్ని నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఆధారంగా 'ట్యాప్-టు-పే' విధానంలో తీసుకురానున్నారు. ఈ కొత్త ఫీచర్ పనితీరుపై అందుతున్న సమాచారం ప్రకారం వినియోగదారులు ముందుగా తమ ఫోన్‌లో ఇంటర్నెట్ ఉన్నప్పుడు 'ఆన్-డివైస్ యూపీఐ లైట్ వ్యాలెట్' లోకి నగదును (మిగతా 2లో...)

పీపుల్స్‌డైరీ
వరంగల్
బుధవారం, 22 జూలై 2026
సంపుటి : 18, సంచిక : 134


# మిషన్ కమలం వేగం

(మొదటి పేజీ తరువాయి)

కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు పార్టీని పూర్తిగా ఏకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు సమాచారం.

ఈ నేపథ్యంలో బీజేపీకి ఎన్నికల వ్యూహాలు రూపొందించే రెండు ప్రముఖ రాజకీయ కన్సల్టెన్సీ సంస్థలు ఏబీఎం, జార్విస్ లకు తెలంగాణ బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, ఓటర్ల మనోభావాలు, బీజేపీ బలాలు-- బలహీనతలు, ప్రత్యర్థి పార్టీల వ్యూహాలపై సమగ్ర అధ్యయనం చేసి అధిష్ఠానానికి నివేదికలు అందించనున్నాయి. ఇందుకోసం ఈ బృందాలు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయి సమాచారం సేకరించనున్నట్లు సమాచారం.

ఈ మొత్తం ప్రక్రియను కేంద్ర హోంమంత్రి అమిత్ షా బృందం నేరుగా పర్యవేక్షిస్తోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వ్యూహాత్మక నివేదికలు నేరుగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) బీఎల్ సంతోష్‌కు చేరనున్నాయని, వాటి ఆధారంగా ఎన్నికల కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ అవసరమైన మార్పులు చేస్తూ ముందుకు వెళ్లేలా పార్టీ ప్రణాళిక సిద్ధం చేసుకుంటోంది.

పశ్చిమ బెంగాల్‌లో అమలు చేసిన ముందస్తు ఎన్నికల వ్యూహం పార్టీకి మంచి ఫలితాలు ఇచ్చిందనే విశ్వాసంతో ఇప్పుడు "వై నాట్ తెలంగాణ" అనే నినాదంతో ముందుకు సాగాలని బీజేపీ నిర్ణయించినట్లు సమాచారం. ఎన్నికలకు రెండేళ్ల ముందే క్షేత్రస్థాయిలో కార్యాచరణ ప్రారంభించి, బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టనుంది. ఐ-ప్యాక్ తరహాలో పనిచేసే ఈ ఎన్నికల వ్యూహ బృందాలు డేటా ఆధారిత రాజకీయ ప్రణాళికలు రూపొందించి పార్టీకి మార్గనిర్దేశం చేయనున్నాయి.

ఇక శ్రావణ మాసం నుంచి రాష్ట్రంలో భారీ ఎత్తున చేరికలు ఉండే అవకాశం ఉందని పార్టీ ముఖ్య నాయకులు సంకేతాలు ఇస్తున్నారు. వివిధ పార్టీలకు చెందిన కీలక నేతలను బీజేపీలోకి తీసుకురావడంపై ఇప్పటికే కసరత్తు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. అదే సమయంలో గ్రేటర్ హైదరాబాద్



రాజకీయాలపై ప్రత్యేక దృష్టి సారించి, రాబోయే స్థానిక ఎన్నికలను పార్టీ బలోపేతానికి తొలి మెట్టుగా మలచాలని అధిష్ఠానం భావిస్తోంది.

తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ చేపడుతున్న ఈ కొత్త వ్యూహాలు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పటిష్ఠ ప్రణాళికతో ముందుకెళ్తున్న కమలనాథుల అడుగులు రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయ సమీకరణాలను ఏ మేరకు ప్రభావితం చేస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

# కదలనున్న యంత్రాంగం..

- వక్ఫ్ భూముల ఏడి ల్యాండ్ సర్వే భూ కొలతలు
- తాళ్ళ పద్మావతి కళాశాల ప్రాంతంలో ఎకరాల భూమి
- జిల్లా కలెక్టర్ సీరియస్... స్పందించిన అధికారులు
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మైనారిటీ పెద్దలు
- ఏడి సర్వే నిర్వహించి హద్దులు పాతాలంటూ హుకుం
- పోలీస్ కమిషనర్ దృష్టికి వక్ఫ్ బోర్డు భూ వివాదం
- ఆక్రమించిన వారికి ఇప్పటికే నోటీసులు జారీ...
- నోటీసులతో చేతులు దులుపుకున్న అధికారులు
- వక్ఫ్ బోర్డు భూ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలంటూ విన్నపం
- ఆచూకీ లేని వక్ఫ్ బోర్డు అధికారి

**పీపుల్స్‌డైరీ ప్రతినిధి, వరంగల్**

దర్గా జిందా బిక్కన్ దర్వేష్ వక్ఫ్ బోర్డుకు సంబంధించిన భూ ఆక్రమణ కేసు కొలిక్కి వచ్చింది. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మైనారిటీ పెద్దలు కలెక్టర్‌కు దరఖాస్తు చేసి కలెక్టర్‌తో మాట్లాడారు. గతంలో కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులు అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవటంపై ఫిర్యాదు చేయగా, ఏడి ల్యాండ్ సర్వే అధికారులతో సీరియస్‌గా మాట్లాడి రెండు రోజుల్లో పూర్తి సర్వే చేయించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. తహసీల్దార్, మిల్స్ కాలనీ పోలీసులను ఇటు వక్ఫ్ బోర్డు సిబ్బందికి అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు



తెలిసింది. తాళ్ళ పద్మావతి కళాశాల ప్రాంతంలో దాదాపు 17 ఎకరాల 5 గుంటల భూమిని ఆక్రమించి గృహాలు నిర్మించుకుని స్థలాలు అద్దె కేటాయించి అనుభవిస్తున్న యజమానులకు నోటీసులు జారీ చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవటం పై ఆంతర్యమేమిటి అని ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు భూ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలంటూ పోలీస్ కమిషనరేట్ కి ఆదేశాలు ఇచ్చినట్టు త్వరలో ఏడి సర్వే నిర్వహించి ప్రహరీ కి సిద్ధం చేస్తామని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్ అధికారి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు

**ఆచూకీ లేని వక్ఫ్ బోర్డు అధికారి**


వరంగల్ నగరంలో వాడి వేడిగా వక్ఫ్ బోర్డు భూములపై చర్చ కొనసాగుతుంటే ప్రభుత్వ అధికార యంత్రాంగం సీరియస్ గా తీసుకుంటూ చర్యలకు ముందుకు సాగుతుంటే వక్ఫ్ బోర్డు అధికారి మాత్రం కంటికి కనపడకుండా పోయారు. అసిస్టెంట్లు కింది స్థాయి సిబ్బంది అందుబాటులో ఉన్నప్పటికీ అవగాహన లేని సిబ్బంది వక్ఫ్ భూములు ఆక్రమించిన వారికి తూతూ మంత్రంగా నోటీసులు అందించి చేతులు దులుపుకుంటున్నారు. ఇంత జరుగుతున్నప్పటికి వక్ఫ్ బోర్డు అధికారి కనరాకుండా పోవటం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వరంగల్ నగరంలో వందల ఎకరాలు వక్ఫ్ బోర్డు భూములు ఉన్నప్పటికీ పర్యవేక్షించాల్సిన అధికారి కానరాకుండా పోవటం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఓ జిల్లా అధికారి అయి ఉండి మసీదులు వాటికి సంబంధించిన భూములను రక్షించటంలో సంబంధిత అధికారి వైఫల్యం చెందినట్టు కానవస్తుంది.

**దర్గాలో వక్ఫ్ బోర్డు అధికారి దోపిడీ**
**వివరాలు : వచ్చే సంచికలో**

# ఏపీలో పెరుగుతున్న కరోనా కేసులు

- కొత్త వేరియంట్‌గా గుర్తింపు...
- ఇప్పటివరకు నలుగురు మృతి
- ఆందోళన అవసరం లేదు
- అప్రమత్తంగా ఉంటే చాలు..
- సూచిస్తున్న వైద్య వర్గాలు

**పీపుల్స్‌డైరీ-అమరావతి :** ఏపీలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 19 వరకు చేరాయి. అధికంగా వైఎస్సార్ కడప జిల్లాలో 8 కేసులు నమోదయ్యాయి. తాజాగా నమోదైన కేసుల్లో ఒమిక్రాన్ ఆర్ఎఫ్.5 వేరియంట్‌ను గుర్తించినట్లు వైద్య వర్గాలు తెలిపాయి. ఈ వేరియంట్ తో ఆందోళన అవసరం లేని.. అయితే, అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. 25 రోజుల్లో కరోనా సోకిన బాధితుల్లో నలుగురు మృతి చెందారు. అయితే.. వారికి ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. ఏపీలో నమోదు అవుతున్న కోవిడ్ కేసుల పైన స్పష్టత వస్తోంది. కొత్తగా తిరిగి కేసులు నమోదు అవుతుండటం.. నలుగురు ప్రాణాలు కోల్పోవటంతో ప్రభుత్వం అప్రమత్తం అయింది. రాష్ట్రంలో గుర్తించిన 19 కేసుల శాంపిల్స్ ను పరీక్షలకు పంపింది. కోవిడ్ పాజిటివ్ నమూనాల జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్షల్లో ఒమిక్రాన్ ఆర్ఎఫ్.5 వేరియంట్‌ను పూణే ల్యాబ్‌లో గుర్తించారు. ఈ వేరియంట్ కు సంబంధించిన లక్షణాలు.. ముందస్తు జాగ్రత్తలను సూచిస్తున్నారు. కరోనా వైరస్‌లోని ఒమిక్రాన్ వేరియంట్‌కు చెందిన ఒక ఉపవంశం, ప్రపంచ వ్యాప్తంగా గుర్తించిన అనేక ఒమిక్రాన్ ఉపవంశాల్లో ఆర్ఎఫ్.5 కూడా ఒకటని చెబుతున్నారు. కాలక్రమేణా, కోవిడ్-2 వైరస్ ఒమిక్రాన్‌గా రూపాంతరం చెందింది. దాని



సబ్ డివిజన్ జేఎన్.1 నుంచి ఎల్ఎఫ్.7, పీవై .1.1.1 అనే శాఖలు ఉద్భవించాయి. 'ఆర్ఎఫ్.5' అనేది ఈ రెండింటి కలయికగా విశ్లేషిస్తున్నారు.

ఆర్ఎఫ్.5 ఇతర ఒమిక్రాన్ వేరియంట్లతో పోలిస్తే ప్రమాదకరమని ఎలాంటి ఆధారాలు లేవని వెల్లడించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆర్ఎఫ్.5 లక్షణాలు ఇతర ఒమిక్రాన్ ఉప-వేరియంట్ల లక్షణాల మాదిరిగానే ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా గొంతు నొప్పి, దగ్గు, జ్వరం, తలనొప్పి, ముక్కు కారడం లేదా మూసుకుపోవడం, అలసట, శరీర నొప్పులు ఉంటాయని పేర్కొన్నారు. అయితే, రద్దీగా ఉండే ప్రదేశాలలో మాస్కులు ధరించటం.. తరచుగా చేతులు శుభ్రం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఇక.. మధుమేహం, శ్వాసకోశ సమస్యలు, లేదా గుండె, మూత్రపిండాల వ్యాధులు ఉన్న వ్యక్తులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

# 4వ బెటాలియన్‌ను సందర్శించిన అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్

**పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవాలు**

**పీపుల్స్‌డైరీ-వరంగల్ :**
అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఎడీజీపీ) సంజయ్ కుమార్ జైన్ మంగళవారం 4వ బెటాలియన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ డి. శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది డీజీపీకి గౌరవ వందనం సమర్పించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎడీజీపీ బెటాలియన్ ఆవరణలో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. తదుపరి బెటాలియన్ లోని మోటర్ ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ ఆవరణలో నూతనంగా నిర్మించిన ఎల్.ఎమ్.వి. హైడ్రాలిక్ లిఫ్ట్ షెడ్, వీల్ అలీన్మెంట్, టైర్ చేంజర్ షెడ్ మరియు దోబీ రూమ్ లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వినియోగిస్తున్న వివిధ రెస్క్యూ పరికరాలను ఎడీజీపీ పరిశీలించారు. ఆయా పరికరాల వినియోగం, విపత్తులు మరియు అత్యవసర పరిస్థితుల్లో వాటి ఉపయోగంపై ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఎడీజీపీ బెటాలియన్ కమాండెంట్‌తో సమావేశమై బెటాలియన్‌లో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, శిక్షణా కార్యక్రమాలు, సిబ్బంది సంక్షేమం మరియు భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై సమీక్ష నిర్వహించి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ లు కె.బాలయ్య, ఈ.వీరన్న, జె.రాజేందర్, ఆర్.ఐలు సురేష్ బాబు, విజయ్, రాజిరెడ్డి, రవి, పురుషోత్తం రెడ్డి, సర్వర్, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, రామ్ ప్రసాద్,కృష్ణ, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







# ఘోర రోడ్డు ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటీన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను వెలికి తీసి పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. ప్రమాదానికి గురైన కారును క్రెయిన్ సహాయంతో రోడ్డుపై నుంచి తొలగించి.. ప్రమాదం కారణంగా ఏర్పడిన ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఇక ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. మృతులు నాందేడ్ జిల్లాలోని ఒకే ఫ్యామిలీకి చెందిన తల్లిదండ్రులు కూతురుగా గుర్తించారు. మృతుల్లో ఓ చిన్నారి కూడా ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

# ప్రకృతి ఒడిలో పరవళ్లు...

## బొగత జలపాతం ఉగ్రరూపం...

**పీపుల్స్‌డైరీ-ములుగు:** తెలంగాణలోని ప్రసిద్ధ పర్యాటక కేంద్రం, "తెలంగాణ నయాగరా"గా పేరొందిన బొగత జలపాతం ఈ ఏడాది తొలిసారిగా ఉగ్రరూపం దాల్చింది. ఎగువ ప్రాంతాలు, ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కురుస్తున్న కుండపోత వర్షాల ప్రభావంతో బోగత జలపాతాలకు ఒక్కసారిగా భారీగా వరద నీరు చేరింది. దీంతో జలపాతం ఉధృతంగా ఉప్పొంగి ప్రవహిస్తూ మహానదిని తలపించేలా కనిపిస్తోంది. ప్రకృతి అందాలకు ప్రతీకగా నిలిచే బోగత ప్రస్తుతం ఉగ్రరూపంలో దర్శనమిస్తూ పర్యాటకులను విస్మయానికి గురిచేస్తోంది.

జలపాతం వద్ద వరద ప్రవాహం అత్యంత ప్రమాదకరంగా మారడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండటంతో జలపాతం దిగువన ఉన్న ఈత కొలనులోకి సందర్శకులను అనుమతించడం పూర్తిగా నిలిపివేసినట్టు తెలుస్తోంది. పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి చేరుకునే వరకు ఎలాంటి అనుమతులు ఉండబోవని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

ములుగు జిల్లా వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా కురుస్తున్న విస్తారమైన వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. జంపన్న వాగు, దెయ్యాల వాగు సహా పలు జలవాహినులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

బోగత జలపాతాలు జలకళ సంతరించుకోవడంతో ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు అక్కడికి చేరుకుంటున్నారు. అయితే వరద ఉధృతి కారణంగా జలపాతం వద్దకు వెళ్లేందుకు అనుమతి లేకపోవడంతో చాలామంది నిరాశతో వెనుదిరుగుతున్నారు. కొందరు దూరం నుంచే వరద ఉధృతిని వీక్షించి ఫొటోలు, వీడియోలు తీసుకుని వెళ్తున్నారు.

# మీ ఓటు పదిలమేనా..

(మొదటి పేజీ తరువాయి)

చేతిలో ఉన్న ఫోన్ నుంచి ఒక్క ఎస్ఎంఎస్ పంపిస్తే.. ఓటరు నమోదు స్టేటస్ తెలుసుకోవచ్చని వెల్లడించింది. ఇందుకోసం మొబైల్‌లో ఈసీఐ అని టైప్ చేసి స్పేస్ ఇచ్చి.. ఆ తర్వాత ఓటర్ ఐడీ నంబర్ నమోదు చేయాలి. ఆ తర్వాత ఈ మెసేజ్‌ను 1950 నంబర్‌కు పంపించాలి. ఈ మెసేజ్ పంపించిన క్షణాల్లోనే ఎన్నికల సంఘం నుంచి రిప్లై మెసేజ్ వస్తుంది. అందులో మన పేరు, సీరియల్ నంబర్, పోలింగ్ కేంద్రం, పార్ట్ నంబర్, నియోజకవర్గం వంటి వివరాలు కనిపిస్తే.. మన పేరు ఎస్ఐఆర్ ప్రక్రియలో నమోదైనట్లుగా భావించవచ్చు. ఒకవేళ రిప్లై రాకపోయినా లేదా వివరాలు తప్పుగా కనిపించినా వెంటనే స్థానిక బూత్ లెవల్ ఆఫీసర్ లేదా ఎన్నికల అధికారులను సంప్రదించి.. వివరాలు నిర్ధారించుకోవాలని ఎన్నికల సంఘం అధికారులు సూచిస్తున్నారు.



ప్రస్తుతం బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి, వాటిని ధృవీకరిస్తున్నారు. ప్రత్యేక సవరణ ప్రక్రియ మొత్తం పూర్తి అయిన తర్వాత ప్రాథమిక ఓటరు జాబితా విడుదల కానుంది. అందుకే అర్హత కలిగిన ప్రతీ ఓటరు ముందుగానే తమ స్టేటస్ తెలుసుకని.. అవసరమైతే సవరణలు చేయించుకోవడం ద్వారా ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు.

# సగర కుల విద్యార్థులకు ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవం

**పీపుల్స్‌డైరీ-హన్మకొండ :** హన్మకొండ జిల్లా సగర (ఉప్పర) సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని సగర (ఉప్పర) విద్యార్థులు గత మూడు సంవత్సరాలుగా ప్రతిభ కనబర్చిన వారికి ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు జిల్లా సగర సంక్షేమ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సీత కమలాకర్ రావు, వడ్లకొండ కుమారస్వామి తెలిపారు. ఈ మేరకు వారు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2023-2024, 2024-2025, 2025-2026 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన వివిధ విద్యా స్థాయి అనగా పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఎంబీబీఎస్, ఎండీ, ఐటీఐ, బీటెక్, ఎంటెక్, బీ ఫార్మసీ, ఎంఫార్మసీ, పాలిటెక్నిక్, ఎంబీఏ, బీఈడీ, ఎంఈడీ, డీఎడ్‌తో పాటు రాష్ట్ర, జాతీయస్థాయిలో నృత్యం, క్రీడలలో ప్రతిభ చాటిన సగర విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. వారు సాధించిన ఉత్తీర్ణత మార్కుల మెమో జాబితా, కులం, నివాస ధ్రువీకరణ పత్రం (ఆధార్ కార్డు), రెండు కలర్ పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో కుమార్‌పల్లిలోని జిల్లా సగర సంక్షేమ సంఘ భవనంలో ఈ నెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8008085158, 9849417538, 9441280051 ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరని కోరారు.

# రూ.200 కోట్లు...

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా లేబర్ రూమ్స్ , ఆపరేషన్ థియేటర్స్ ఆత్యాధునికంగా తీర్చిదిద్దుతారు. నవజాత శిశువుల సంరక్షణా విభాగాలను విస్తృతం చేయటం, మదర్ కేర్ వార్డులు, మిడ్ వైఫరీ లేద కేర్ యూనిట్ లు, లాక్టేషన్ మేనేజ్మెంట్ యూనిట్లు వంటి ప్రత్యేక సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

ముఖ్యంగా ఎక్కువ సంఖ్యలో ప్రసవాలు జరిగే ఆసుపత్రులలో గర్భిణీలు గర్భస్థ శిశువుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం కోసం అత్యాధునిక పరికరాలతో కూడిన వసతులను అందుబాటులోకి తెస్తారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ ప్రకారం అభివృద్ధి చేసి నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ సర్టిఫికేషన్ పొందేలా చర్యలు తీసుకోనున్నారు.

కేంద్రం అందిస్తున్న ఈ అదనపు నిధులను పూర్తిగా మాతా శిశు సంరక్షణకు కేటాయిస్తామని, మాతృ మరణాలను నవజాత శిశు మరణాలను తగ్గించేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చేరే ప్రతి గర్భిణీ స్త్రీకి మరియు పుట్టిన బిడ్డకు ఉత్తమ నాణ్యత గల వైద్య సేవలు ఉచితంగా అందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. జాతీయ స్థాయిలో వచ్చిన ఈ గుర్తింపు వెనుక వైద్య సిబ్బంది పనితీరు, వ్యూహాత్మక కార్యక్రమాల నిర్వహణ ఉందన్నారు. ఆరోగ్య రంగంలో ఇటువంటి గుర్తింపు సాధించడం వైద్యులకు మరింత ఉత్సాహం ఇస్తుందని అన్నారు.

# పేమెంట్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు

(మొదటి పేజీ తరువాయి)

లోడ్ చేసుకోవాలి. ఆ తర్వాత ఇంటర్నెట్ సిగ్నల్ లేని ప్రదేశాల్లో వస్తువులు కొనుగోలు చేసినప్పుడు, తమ ఎన్ఎఫ్‌సీ ఆధారిత స్మార్ట్‌ఫోన్‌ను వ్యాపారి వద్ద ఉన్న సర్టిఫైడ్ ఆఫ్‌లైన్ పీఓఎస్ టెర్మినల్‌పై ట్యాప్ చేస్తే చాలు. ఎలాంటి యూపీఐ పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేకుండానే లావాదేవీ పూర్తవుతుంది.

ఈ లావాదేవీ వివరాలను పీఓఎస్ టెర్మినల్ తనలో స్టోర్ చేసుకొని, తిరిగి ఇంటర్నెట్ కనెక్టివిటీ వచ్చిన వెంటనే సెటిల్‌మెంట్ కోసం పంపుతుంది. ముఖ్యంగా విమానాలు, భూగర్భ మెట్రో స్టేషన్లు, మారుమూల గ్రామాలు వంటి నెట్‌వర్క్ సరిగాలేని లేదా అసలు లేని ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని ఈ ఫీచర్‌ను రూపొందిస్తున్నారు. దీనివల్ల ప్రయాణ సమయాల్లో, సిగ్నల్ సమస్యలు ఎదురయ్యే చోట్ల డిజిటల్ చెల్లింపుల విశ్వసనీయత, సౌలభ్యం గణనీయంగా పెరుగుతుంది. ఈ ఏడాది చివరి నాటికి ప్రముఖ తయారీదారుల నుంచి పీఓఎస్ టెర్మినల్స్‌కు ధ్రువీకరణ పత్రాలు జారీచేసే ప్రక్రియను ఎన్‌పీసీఐ ప్రారంభించవచ్చని తెలుస్తున్నది.

పీపుల్స్ డైరీ
వరంగల్
బుధవారం, 22 జూలై 2026
సంపుటి : 18, సంచిక : 134


# సేవా కార్యక్రమాలతో సమాజంలో వెలుగులు నింపాలి

- **చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హసన్‌పర్తి, జూలై 21(పీపుల్స్ డైరీ) :** సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలని, అవసరమైన వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. హసన్‌పర్తి మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న మహిళలు, వృద్ధులకు రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ చేశారు. హసన్‌పర్తిలోని మహాలక్ష్మి బ్యాంకెట్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి, హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు గొడుగులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్షాకాలంలో రోడ్ల



పక్కన, కూడళ్లలో వ్యాపారాలు నిర్వహించే చిరు వ్యాపారులు ఎండ, వానలకు ఇబ్బందులు పడకుండా నీడ కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన రోటరీ క్లబ్ సభ్యులను అభినందించారు. గతంలోనూ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ, ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన క్లబ్ సభ్యులు భవిష్యత్తులోనూ మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గొడుగుల దాత కోరే చంద్రమౌళి, రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు సోమ వేణుగోపాల్, కార్యదర్శి నాయిని అనిల్ కుమార్, కోశాధికారి జూలూరి కృష్ణమూర్తి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వేణుగోపాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్, ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు, వంగపహాడ్ పీఏసీఎస్ చైర్మన్ మెరుగు రాజేష్ గౌడ్, 65వ డివిజన్ అధ్యక్షుడు నేదునూరి సునీల్, సీనియర్ నాయకులు తోకాల లక్ష్మారెడ్డి, కనపర్తి కిరణ్, వీసం సురేందర్ రెడ్డి, మండల, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభీష్టం మేరకు సమగ్ర నివేదికలు అందించాలి

- **ఎల్ నినో విపత్కర పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి ..**

**భూపాలపల్లి జూలై 21 పీపుల్స్ డైరీ..** ఎల్ నినో విపత్కర పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి రైతుల అభీష్టం మేరకు సమగ్ర నివేదికలు పొందించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంగళవారం హన్మకొండ ఐడిఓసి కార్యాలయంలో ఎల్ నినో అత్యవసర ప్రణాళికపై ఉమ్మడి వరంగల్ జిల్లా శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, ప్రత్యేక అధికారి దేవసేన, అన్ని జిల్లాల కలెక్టర్లుతో ప్రణాళిక, వ్యవసాయ, ఉద్యాన, ఇరిగేషన్, భూ గర్భ జల శాఖ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాతావరణ శాస్త్రవేత్తల ముందస్తు హెచ్చరికల ప్రకారం ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందని స్పష్టమవుతోందని తెలిపారు. ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడం లేదని, శాస్త్రవేత్తల అంచనాలకు అనుగుణంగానే ఈ పరిస్థితులు నెలకొన్నాయని విపత్తులు ఎదుర్కోవడానికి యంత్రాంగం సర్వం సన్నద్ధంగా ఉండాలని ఆయన సూచించారు .వ్యవసాయ, ఉద్యాన అధికారులు ఎల్ నినో ప్రభావం వల్ల తక్కువ నీటితో పంటల సాగుపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించారు సూచించారు. రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఆదాయం వచ్చే పంటల సాగు చేపట్టేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ వర్షాభావ పరిస్థితులను అధిగమించడానికి మరియు ముందస్తు చర్యలు చేపట్టడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని వివరించారు. వర్షాభావ



పరిస్థితుల దృష్ట్యా ప్రతి ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ఇన్‌ఛార్జ్ మంత్రులు సమీక్షలు నిర్వహించి సమగ్ర నివేదికలను క్యాబినెట్‌కు సమర్పించాలని ఆదేశించడం జరిగిందన్నారు. ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక ఇన్‌ఛార్జ్‌గా నియమించామని తెలిపారు. ఇందులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి దేవసేనను ఇన్‌ఛార్జ్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు.

నియోజకవర్గాలు, మండలాల వారీగా పూర్తి వివరాలతో సమగ్ర నివేదికలను సేకరిస్తున్నామని తెలిపారు. రైతులకు కావలసిన మద్దతు మరియు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికపై దృష్టి సారించడం, తాగునీటి సమస్య, వర్షాభావం వల్ల తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం, వివిజి రాంజీ పథకంలో పనిచేసే కూలీలకు, గ్రామీణ కుటుంబాలకు నిరంతర ఉపాధి లభించేలా ప్రణాళికలు రూపొందించడం, ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చే నివేదికలను సమగ్రంగా సమీక్షించిన అనంతరం, దక్షిణాది రాష్ట్రాలలో నెలకొన్న ఈ తీవ్ర వర్షాభావ పరిస్థితుల తీవ్రతను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని క్యాబినెట్ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన సహాయం మరియు మద్దతుపై కేంద్రంతో చర్చలు జరుపుతామని తెలిపారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి తీసుకెళ్ళాలని సూచించారు. విద్యుత్తు శాఖ ప్రణాళికపై చర్చ సందర్భంగా సమగ్ర సమాచారంతో ఎందుకు రాలేదు, నీ మీద ఎందుకు చర్యలు తీసుకోకూడదని చేతులు ఊపు కుంటూ సమావేశానికి వచ్చారా అలాంటపుడు ఇంటి దగ్గరే ఉంటే సరిపోయేది కదా అంటూ విద్యుత్తు శాఖ సీఈ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక అధికారి, సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీ దేవసేన మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితుల్లో నిర్ణయాలు, కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎల్ నినో ప్రభావం వల్ల జరిగే నష్టాలను ప్రజలకు వివరించకపోతే నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. మారిన పరిస్థితులను ప్రజలకు వివరించి ప్రజల భావనను మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎల్ నినో ప్రభావం ఒకటి, రెండు నెలలు ఉండదని సంవత్సరం మొత్తం ఉంటుందని అందువల్ల వర్షాభావ పరిస్తూ8 ఏర్పడి నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున కురిసిన వర్షాలకు బొట్టు బొట్టును సేకరించి భూ గర్భ జలాలు పెంపునకు కృషి చేయాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

- **ఢిల్లీలో విద్యార్థులపై పోలీసుల దాడి దారుణం --**
- **సోతుకు. ప్రవీణ్ కుమార్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**భూపాలపల్లి జూలై 21 పీపుల్స్ డైరీ..**దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన విద్యా వ్యవస్థ వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సొతుకు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువజనులు, యువతులపై కేంద్ర ప్రభుత్వం పోలీసు బలగాలతో లాఠీచార్జ్ చేయించడం, డియర్ గ్యాస్ లను ప్రయోగించడం, రబ్బర్ బుల్లెట్లతో దాడులకు పాల్పడటం అత్యంత అమానుషమని ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల సమస్యలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం వారిపై అణచివేతకు దిగడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శించారు. ఈ దాడులను నిరసిస్తూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను అణచివేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం తన వైఫల్యాలను దాచలేదని, దేశ యువత ఆగ్రహానికి సమాధానం చెప్పాల్సిందేనని హెచ్చరి ంచారు. విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరిం చుకోవాలని, ధర్మేంద్ర




ప్రధాన్‌ను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ జడల రాజేశ్వరి, ఉల్లేరావు బన్నీ, సాయిరాం, పవన్,లలితా కళ్యాణి అశ్వినీ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వికలాంగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి


- **GHMC ఎన్నికల్లో ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని: రాష్ట్ర వికలాంగుల డైరెక్టర్ సత్యనారాయణకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వినతి**

**హైదరాబాద్ । జూలై 21, 2026:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా, అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ప్రభుత్వం అమలు చేయలేదని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర వికలాంగుల డైరెక్టర్ సత్యనారాయణ గారిని మలక్‌పేటలోని ఆయన కార్యాలయంలో కలిసి ప్రత్యేక వినతిపత్రం అందజేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గిద్దె రాజేష్ మాట్లాడుతూ... ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల పింఛన్‌ను రూ. 6,000లకు పెంచుతామని, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా మారుస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత



వాటిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల రాష్ట్రంలోని దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకించి, కాంగ్రెస్ పార్టీ ఌ×జజ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా జనాభా దామాషా ప్రకారం వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే రాబోయే గ్రేటర్ హైదరాబాద్ (GHMC) ఎన్నికలను నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో వికలాంగుల ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ అంశాన్ని వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి, స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్లు కల్పించేలా తెలంగాణ అసెంబ్లీని సమావేశపరిచి ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వికలాంగుల హక్కుల చట్టం--2016 (RPwD Act) స్ఫూర్తికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కమిషనర్‌గా అర్హత కలిగిన వికలాంగుడినే నియమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గిద్దె రాజేష్ విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఈ కీలక అంశాలను సాధించలేకపోతే, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు వికలాంగులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయించలేకపోయిన తన పరిపాలన తీరుపై తానే ఆత్మవిమర్శ చేసుకుని వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి పదవికి అడ్లూరి లక్ష్మణ్ వెంటనే రాజీనామా చేయాలని గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు బండి శ్రీనివాస్, వీరస్వామి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండాయి జంపన్నవాగుకు భారీ వరద-రాకపోకలు నిలిచివేత



**ఏటూరు నాగారం జులై 21 (పీపుల్స్ డైరీ) :** ఏటూరునాగారం మండలం కొండాయి, మల్యాల మధ్యగల జంపన్నవాగుకు మంగళవారం భారీ వరద రావడంతో కొండాయి, మల్యాల గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇటీవల ఏర్పాటు చేసిన తాత్కాలిక మట్టి రహదారి వరద ఉద్ధృతికి తెగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాగు దాటేందుకు ఎవరూ ప్రయత్నించవద్దని పోలీసులు హెచ్చరించగా, వరద పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తూ ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటుపై చర్యలు చేపడుతున్నారు.

# ఘనంగా సీత్లా పండుగ

**వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర..**



**రేగొండ జూలై 21 పీపుల్స్ డైరీ..** సీత్లా పండుగను జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని రామన్న గూడెం తండాలో మంగళవారం గిరిజనులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గిరిజన యువతులు, మహిళలు, యువకులు సీత్లా భవానికి నైవేద్యం సమర్పించేందుకు డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ గ్రామ పొలిమేరకు తరలివెళ్లారు. సీత్లా భవానికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా శ్రావణ మాసంలో వచ్చే పెద్ద పుష్యాల కార్తె మొదటి వారంలో ఈ పండుగను నిర్వహిస్తారు. వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని, తండావాసులు ఆరోగ్యంగా ఉండాలని, పశు సంపద అభివృద్ధి చెం దాలను గిరిజనులు సీత్లా భవానికి మొక్కుకున్నారు. సీత్లా పండుగ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణరెడ్డి,పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సీత్యా భవాని మాత వేడుకలో పాల్గొన్ని, అమ్మవార్లకు ప్రజలందరూ ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యంతో విరాజిల్లాలని కోరుతూ పూజలు నిర్వహించరు..

# ఆర్థిక సాయం చేసిన సర్పంచ్

**జోగ రామక్క కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన సర్పంచ్ మోకాళ్ళ చంద్రశేఖర్**



**ఆళ్ళపల్లి జూలై 21(పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని ఇప్పనపల్లి గ్రామంలో జోగ రామక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రామాంజిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్- మోకాళ్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబాన్ని కలసి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. అ కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఇతోధిక బియ్యం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు జారె సౌజన్య, ఈసం ప్రదీప్, గొగ్గెల నరేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూనెం. వీరభద్రం, పూనెం. చిన్న అబ్బయ్య,పూనెం. రాజమల్లు, పూనెం. సాయి,మోకాళ్ళ. పోతయ్య, ఈసం. అనిల్, జారా సత్యం, ఈసం. అప్పయ్య,పాయం,రమేష్ .జోగా. బక్కయ్య, ఈసం. మల్లయ్య, పూనెం. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వన మహోత్సవం

**ఉచితంగా మొక్కలు పంపిణీ చేసిన సర్పంచ్ గజ్జల సృజన రమేష్**



**భీమదేవరపల్లి జూలై 21(పీపుల్స్ డైరీ ) :** వన మహోత్సవాన్ని పురస్కరించుకుని వంగర గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా వివిధ రకాల మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగర గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ ప్రజలకు, మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గజ్జల సృజన రమేష్ మాట్లాడుతూ: పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని బాధ్యతాయుతంగా సంరక్షించాలని కోరారు. మొక్కలు నాటడం వల్ల వాతావరణ సమతుల్యత కాపాడబడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన పర్యావరణం అందుతుందని పేర్కొన్నారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు గ్రామపంచాయతీ తరఫున నిరంతరం హరిత కార్యక్రమాలు చేపడతామని, ప్రజలందరూ ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "ఒక్క ఇంటికి ఒక మొక్క... పచ్చని గ్రామం -- ఆరోగ్యకరమైన భవిష్యత్తు" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని మొక్కలను స్వీకరించారు. నాటిన ప్రతి మొక్కను పెంచి పెద్ద చేస్తామని ప్రజలు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## పీపుల్స్ డైరీ న్యూస్ కు అభినందనల వెల్లువ

### కలెక్టర్ గారు ..మక్కల పైసలేవి ..వార్తకు స్పందన..రైతుల ఖాతాల్లో డబ్బులు


కలెక్టర్ గారు ..మక్కల పైసలేవి..?-చెల్లింపుల కోసం రైతుల ఎదురు చూపులు

- జిల్లాలో 13.500 టన్నుల ధాన్యం సేకరణ
- రూ. 20 కోట్ల మేర చెల్లింపులు పెండింగ్

**రేగొండ జూలై 21 పీపుల్స్ డైరీ..** మక్కల డబ్బుల కోసం రైతుల ఎదురు చూపులు కథనానికి స్పందన లభించింది.సోమవారం పీపుల్స్ డైరీ న్యూస్ పేపర్లో కలెక్టర్ గారు మక్కల పైసలేవి?చెల్లింపుల కోసం రైతుల ఎదురు చూపులు అనే వార్త ప్రచురించగా మంగళవారం రోజు స్పందన లభించింది.రైతుల ఖాతాలో డబ్బులు విడుదల కాగా.రేగొండ మండల కేంద్రంలోనీ రూపిరెడ్డి పల్లి గ్రామనికి చెందిన కొంతమంది రైతులకు డబ్బులు జమ అయ్యాయి.మూడు నెలలుగా ప్రభుత్వం విడుదల చేయలేక మక్కల డబ్బుల కోసం రైతులు కళ్ళు కాయలు కేసుల ఎదురు చూపులు చూసారు.కాగా మంగళవారం రైతుల ఖాతాలో డబ్బులు రావడంతో సంతోషం వ్యక్తం చేశారు.రైతుల బాధలు అర్థం చేసుకొని పీపుల్స్ డైరీ న్యూస్ పేపర్లో రాసిన వార్తకు స్పందించిన అధికారులు డబ్బులు విడుదల చేశారని హర్షం వ్యక్తం చేస్తూ పీపుల్స్ డైరీ న్యూస్ పేపర్ కు అభినందనలు తెలియజేస్తున్నారు..

## నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు జూలై 31 వరకు దరఖాస్తులు



**మహబూబాబాద్, జూలై.21(పీపుల్స్ డైరీ) :** 2027--28 విద్యా సంవత్సరానికి సంబంధించిన జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష (JNVST-2027) కోసం 6వ తరగతి ప్రవేశాలకు ఈ నెల జూలై 31, 2026 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ, మామునూర్ ప్రిన్సిపాల్ ఎస్. ప్రవీణ్ కుమార్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాకు చెందిన ప్రభుత్వ (లేదా) ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని అభ్యర్థుల జనన తేదీ 01-05-2015 నుంచి 31-07-2017 మధ్య ఉండాలని అన్నారు. ప్రవేశ పరీక్ష 2026 నవంబర్ 28న నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఉచిత వసతి, భోజనం, విద్య, సీబీఎస్ఈ విధానంలో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.అర్హులైన విద్యార్థులు www.navodaya.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కి సన్మానం

### ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు



**ఇల్లందకుంట జూలై 21 పీపుల్స్ డైరీ :** ఈరోజు ఇల్లంతకుంట మండల కేంద్రానికి వన మహోత్సవ కార్యక్రమానికి వచ్చినటువంటి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి పూల బుకే అందించడం జరిగింది. అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గొడిశాల పరమేష్, ఎడ్ల కిషన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు అమరేందర్ రెడ్డి,గుండారపు సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**కమలాపూర్ జూలై 21 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల కేంద్రంలో గూడూరు గ్రామంలో జగదాంబ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల మీటింగ్ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సర్ ప్రోగ్రాం కార్యక్రమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. సర్ ప్రోగ్రాం గురించి గూడూరు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం కోసం నలుగురు ఏజెంట్ల విషయంపై చర్చించి, బిఎల్ఓల నుండి సర్ ప్రోగ్రాం ప్రక్రియ ఫామ్స్ ఎంతవరకు పూర్తయ్యాలో తెలుసుకున్నారు. కాగా గ్రామంలో 80% పూర్తికాగా 20% ఇంకా పూర్తి కావాల్సి ఉందని, ప్రభుత్వం సర్ ప్రక్రియ సడలింపు చేసిన ఆగస్టు 3వ తేదీ గడువులోపు మిగిలిన 20 శాతం ఓటర్లకు సర్ ప్రోగ్రాం ప్రక్రియ గురించి అవగాహన కల్పించి పూర్తిస్థాయిలో సర్ ప్రోగ్రాంను విజయవంతం చేయాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో నరిగె భద్రయ్య, గాలిబ్ శంకర్, పిల్లల సాంబయ్య, కుమ్మరి బాబు, కుమ్మరి రవీందర్, కుమ్మరి, శ్రీకాంత్, కొండపాక మానేష్, పాక అనిల్, గాలిబ్ నవీన్, పిల్లల రంజిత్, పాక ఆలప్ప, కుమ్మరి ప్రశాంత్, మార్త విష్ణు, సన్నపు ఆనందం, వెంగళ శివానందం, పత్తిపాక విష్ణు, కుమ్మరి అర్జున్ కాంగ్రెస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు




యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్వాల కార్తీక్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి 58వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అలువల కార్తీక్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి జన్మదినని పురస్కరించుకొని కాకతీయ యూని వర్సిటీ విద్యార్థిని విద్యార్థుల మధ్యలో భారీ ఎత్తున కేకు కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో నాయిని రాజేందర్ రెడ్డి గారికి ఉన్నతమైన పదవులు చేపట్టి వరంగల్ పశ్చిమను అభివృద్ధి పథంలో నడుపుతూ వరంగల్ పశ్చిమ ప్రజల యొక్క ఆదరణ పొందుతూ ముందుకు సాగుతున్న రాజేందర్ రెడ్డి గారికి అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు వర్ధిల్లాలని కోరుకుంటూ వరంగల్ పశ్చిమను తెలంగాణలోనే అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని ఆ మనసారా దేవుని కోరు కుంటూ ఇలాంటి అవకాశం కల్పించినటువంటి నాయని రాజేందర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో కాకతీయ యూని వర్సిటీ కాంగ్రెస్ సీనియర్ నాయ కులు డాక్టర్ తీగల ప్రేమ్చంద్ డాక్టర్ ఓ రాజేందర్ మట్టెడ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాంబరాజు రాజకుమార్ ఎండి జాఫర్ భీమ వినయ్ కుమార్ మమ్మద్ కుర్షిత్ మార్త వరుణ్ బాబు శివకుమార్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్ సౌరం రాహుల్ వర్ధన్ యువజన కాంగ్రెస్ నాయకులు మింటూ ఇల్లందుల వివేక్ లక్కీ గాద వివేక్ కాకతీయ యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## ఘనంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం జన్మదిన వేడుకలు




**జమ్మికుంట జులై 21పీపుల్స్‌డైరీ :** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం జన్మదిన వేడుకలను మంగళవారం మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ... రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ సహకారంతో ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద రెండవ వ్యవసాయ మార్కెట్ గా గుర్తింపు పొందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ గా రైతులకు సేవ చేసే అదృష్టం దక్కడం ఆనందంగా ఉందన్నారు. తన భర్త సదానందం 22 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశాడని అందుకు గుర్తింపుగా తమకు మార్కెట్ చైర్పర్సన్ గా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం కల్పించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతాంగానికి పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్ ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని వర్తింపజేసిన సందర్భంగా ముఖ్యమంత్రికి, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. తన పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిపించిన మార్కెట్ ఉద్యోగులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. అనంతరం మార్కెట్ కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూ... మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం రైతుల సంక్షేమం, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. రైతాంగ సమస్యల పరిష్కారంలో చైర్ పర్సన్ చూపుతున్న చొరవ అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేసి రైతులకు, ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సహా య కార్యదర్శి రాజా, సూపర్వైజర్స్ బాబా, సురేందర్, అరుణ్, ప్రదీప్, శంకర్ రెడ్డి, వీరన్న, సంపత్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## 3వ వార్డులో "సఫాయి అప్నా భీమారీ భగావో" కార్యక్రమం



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జూలై 21 :** హుస్నాబాద్ పట్టణంలోని 3వ వార్డులో పురపాలక సంఘ చైర్‌పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో "సఫాయి అప్నా -- భీమారీ భగావో " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో కౌన్సిలర్ కొండ రజిత తో మున్సిపల్ పాలకవర్గ సభ్యులతో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పారిశుధ్యంపై అవగాహన కల్పించారు.చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడంతో పాటు ఇంటి పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సూచిం చారు. నిల్వ నీటిని తొలగించడం ద్వారా డెంగ్యూ, మలేరియా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. పాత టైర్లు, కుండీలు, డ్రమ్‌లు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చేతులను తరచూ శుభ్రంగా కడుక్కోవాలని సూచిం చారు. డయేరియా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని, తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. స్వచ్ఛమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు బూరుగు లత, కొండ రజిత, పిల్లి తిరుపతి,పూదరి వరప్రసాద్, కో-ఆప్షన్ సభ్యుడు ఎండి.హసన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ రవికుమార్, జవాన్ సారయ్య, శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమాన్ని 100% పూర్తి చేయడమే లక్ష్యం-ఎక్కటీ రఘుపాల్ రెడ్డి




**వీణవంక జులై 22( పీపుల్స్ డైరీ) :** సర్ కార్యక్రమంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి మాట్లాడత. సర్ కార్యక్రమం ఎన్నికల సంఘం చేపట్టిన అత్యంత కీలకమైన ప్రజాస్వామ్య కార్యక్రమం. అని వారు అన్నారు అర్హుడైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం మనందరి బాధ్యత అన్నారు అర్హుడైనా ప్రతి ఓటర్ మిగిలిపోకుండా ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను పరిశీలించాలి. ప్రతి బిఎల్ఏ ప్రతి కోఆర్డినేటర్ తమకు అప్పగించిన బాధ్యతను సేవాభావంతో నిర్వర్తించాలని వారు అన్నారు వీణవంక మండలన్ని సర్ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేసి మండలాన్ని మొదటి స్థానం లో నిలబెట్టడానికి మనమందరం సంకల్పంతో పనిచేయాలి. ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రతిరోజూ పురోగతిని సమీక్షిస్తూ లక్ష్యాన్ని నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్ర తినిధులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేస్తే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందిని ప్రజా స్వామ్యాన్ని బలోపేతం చేయడం లో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి, ఎండీ సాహెబ్ హుస్సేన్ సర్పంచులు ఫోరమ్ అధ్యక్షులు గెల్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, నల్ల కొండారెడ్డి ,పంజాల సతీష్ గౌడ్, చేపూరి రాజు ,పానుగంటి మధుకర్ ,పల్లెర్ల కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు.తదితరులు పాలుగోన్నారు

## ప్రభుత్వ కార్యాలయలలో కానరాని ఆర్టిఐ సూచిక బోర్డు

- సైదాపూర్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో కనిపించని సమాచార హక్కు చట్టం సూచిక బోర్డు
- ఆర్టీఐ బోర్డులు పెడితే అధికారులకు భయమా?
- అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం



**సైదాపూర్ జూలై 21 ( పీపుల్స్ డైరీ ) :** ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు తీసుకువచ్చిన సమాచార హక్కు చట్టం సైదాపూర్ మండలంలో అపహాస్యం పాలవుతోంది. నిత్యం వందలాది మంది ప్రజలు వివిధ పనుల నిమిత్తం వచ్చే మండల తహశీల్దార్ కార్యాలయంలో కనీసం సమాచార హక్కు చట్టం సూచిక బోర్డు మచ్చుకైనా కనిపించకపోవడం శోచనీయం. రెవెన్యూ కార్యాలయాలకు ప్రజలు పనుల కోసం నిత్యం వస్తుంటారు. కార్యాలయాల్లో జరిగే అవినీతిని అరికట్టడానికి, తమ పనుల పురోగతిని తెలుసుకోవడానికి ఆర్టీఐ చట్టం బ్రహ్మాస్త్రం లాంటిది. కానీ, అధికారులు ఈ బోర్డులను ఏర్పాటు చేయకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. బోర్డులు ఉంటే ప్రజల్లో చట్టం పట్ల అవగాహన పెరుగుతుందని, అవినీతిని ప్రశ్నిస్తారనే ఉద్దేశంతోనే అధికారులు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం రెవెన్యూ శాఖలోనే కాకుండా, మండల పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. నిబంధనల ప్రకారం మండల తహశీల్దార్ కార్యాలయంతో పాటు అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయాలు, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలలు, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం, రైతు వేదికలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యుత్ సబ్ స్టేషన్లు, ఏఈ కార్యాలయాలు, ఐసీడీఎస్, సీడీపీఓ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మండల పశువైద్యశాల, నీటిపారుదల, ఆర్‌అండ్‌బీ సంబంధిత మండల స్థాయి కార్యాలయాలు, పౌర సరఫరాల శాఖ రేషన్ డీలర్ పర్యవేక్షణ కార్యాలయాలు లేదా గోదాములలో ఈ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ నిధులతో నడిచే ఏ చిన్న కార్యాలయమైనా సరే, కార్యాలయ ఆవరణలో ప్రజలందరికీ స్పష్టంగా కనిపించే చోట సమాచార హక్కు చట్టం బోర్డును ప్రదర్శించడం వారి చట్టబద్ధమైన బాధ్యత. ఈ సూచిక బోర్డులో సహాయ పౌర సమాచార అధికారి (ఊ×ూ), పౌర సమాచార అధికారి (ూ×ూ), అప్పీలేట్ అథారిటీల పేర్లు, హోదా, ఫోన్ నంబర్లతో పాటు దరఖాస్తు రుసుము, దరఖాస్తును ఎలా సమర్పించాలో తెలిపే సంక్షిప్త వివరాలు తప్పనిసరిగా పొందుపరచాలి. సమాచార హక్కు చట్టం గురించి ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదే కావడంతో, ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సైదాపూర్ ఎమ్మార్వో కార్యాలయంతో పాటు, మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తక్షణమే సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం

- **ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ**
- **భక్తులు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో అమ్మ వారి కళ్యాణాన్ని తిలకించారు.**



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జులై 21 :** హైదరాబాద్ జిల్లా బల్కంపేట్ ఎల్లమ్మ అమ్మ వారి కళ్యాణ మహోత్సవం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి తిలకించారు. తదుపరి అమ్మవారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా సీఎం కుటుంబ సభ్యులు, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ కుటుంబ సభ్యులు, కొండా సురేఖ కుటుంబ సభ్యులు, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ కుటుంబ సభ్యులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య రెడ్డి, శాసనస భ్యులు దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, నవీన్ యాదవ్ ల రాకతో దేవాదాయ శాఖ అధికారులు ఆలయ మర్యాదలతో గౌరవ స్వాగతం పలికారు. దేవాదాయ శాఖ అమ్మ వారి కళ్యాణం తిలకించేందుకు వచ్చే భక్తులు, పుర ప్రజలకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మెరుగైన వసతులు కల్పించడం జరిగింది. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆలయ చైర్మన్ సాయిబాబా, కళ్యాణ మహోత్సవ నేపథ్యంలో ఏర్పాట్లు ఘనంగా చేపట్టారు. త్రాగునీరు విద్యుత్ నిరంతరంగా ఏర్పాటు చేపట్టారు. భక్తులకు ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి అమ్మవారి కళ్యాణం తికలించేలా, దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేపట్టారు. కళ్యాణం తదుపరి కూడా అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు ప్రజలు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా, డిసిపి ట్రాఫిక్ కాజల్ సింగ్, జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, ఈవో వినోద్ రెడ్డి, విద్యుత్ జిహెచ్ఎంసి, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్, మెడికల్, రెవెన్యూ, దేవాదాయ శాఖ, పోలీస్ సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలు, నిరుద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- **రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి- ప్రభావతి రెడ్డి**

**హుజురాబాద్, జూలై 21 (పీపుల్స్ డైరీ):** తెలంగాణ రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఓసీ జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పూసల ప్రభావతి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిపై విమర్శలు చేశారు. సాగునీటి కొరత, ఎరువులు, విత్తనాల లభ్యత, పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, విద్యుత్ అంతరాయాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె పేర్కొన్నారు. కరువు పరిస్థితుల్లో రైతులకు సాగునీరు అందించడంతో పాటు పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని, రైతుల రుణభారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని కోరారు.



### ఉద్యోగాల భర్తీలో జాప్యం చేస్తున్నారని విమర్శ

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చినా, రెండున్నరేళ్లలో కేవలం 26 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసిందని ప్రభావతి రెడ్డి ఆరోపించారు. లక్షల సంఖ్యలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి అమలు చేయాలి విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయడం లేదని, నిరుద్యోగ భృతి హామీని కూడా అమలు చేయలేదని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

### మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇవ్వాలి

మహిళల భద్రత, ఆర్థిక స్వావలంబన, సాధికారత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని, అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని ప్రభావతి రెడ్డి కోరారు

# సిర్సపల్లిలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

- **జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.7 లక్షల సొంత నిధులతో ఏర్పాటు**

**హుజురాబాద్, జూలై 21 (పీపుల్స్ డైరీ) :** హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. సింగాపూర్ మాజీ ఎంపీటీసీ గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి సుమారు రూ.7 లక్షల సొంత నిధులతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయగా, సోమవారం గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు.

### సమాజ సేవే జీవిత సార్థకత

ఈ సందర్భంగా గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ, కష్టపడి సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని సమాజ శ్రేయస్సు కోసం వెచ్చిస్తేనే జీవితానికి సార్థకత ఉంటుందని అన్నారు. సమాజం బాగుంటేనే ప్రతి ఒక్కరూ బాగుంటారని, సమాజ సేవ ద్వారా ఆత్మసంతృప్తి, మనశ్శాంతి లభిస్తాయని పేర్కొన్నారు.

### విద్యార్థులు, ప్రజల సంక్షేమానికి పలు కార్యక్రమాలు

జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు పరీక్షల సమయంలో ప్యాడ్లు, పెన్నులు, వాటర్ బాటిళ్లు, టిఫిన్, రవాణా ఖర్చులు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి వందలాది మందికి కంటి శస్త్రచికిత్సలు చేయించినట్లు వెల్లడించారు.

### ఆదర్శప్రాయమైన సేవలు

గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ పోల్సాని రామారావు అన్నారు. కలుషిత నీటి వల్ల వచ్చే వ్యాధులను నివారించడంలో ఈ ప్లాంట్ ఉపయోగపడుతుందని, జయన్న ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు



సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు వక్తలు కొనియాడారు.

### పాల్గొన్న ప్రముఖులు

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు ఎడవెల్లి కొండాలరెడ్డి, రాజపల్లి సర్పంచ్ కట్కూరి మల్లారెడ్డి, చెల్పూర్ సర్పంచ్ వంతడుపుల కస్తూరి, కౌన్సిలర్ ఖాలిక్ హుస్సేన్, ఉప సర్పంచ్ జనగామ రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ సువర్ణ విజయ్ కుమార్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసింగ్‌లో ప్రజల భాగస్వామ్యమే విజయానికి మూలం-సీపీ గౌష్ ఆలం

### ప్రజా భద్రతే లక్ష్యం...

**ఇల్లందకుంట జులై 21 పీపుల్స్ డైరీ :** ఇల్లందకుంటలో సీసీ కెమెరాల ప్రారంభం -- వనమహోత్సవంలో మొక్కలు నాటిన సీపీ -- విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, ప్రజలకు హెల్మెట్లు పంపిణీ -- పోలీస్ స్టేషన్‌లు, సర్కిల్ కార్యాలయాల వార్షిక తనిఖీలు కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం, మంగళవారం ఇల్లందకుంట మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజా భద్రత, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థుల అవగాహన, రోడ్డు భద్రత, పోలీసింగ్ బలోపేతానికి సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదట ఇల్లందకుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీ




కెమెరా నిఘా వ్యవస్థను ప్రారంభించిన సీపీ, గ్రామాల్లో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, దర్యాప్తులో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రజల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి




సామాజిక బాధ్యత అని అన్నారు. నేటి మొక్కలే రేపటి తరాలకు జీవనాధారమని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా అత్యవసర పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లు ముద్రించిన ఎగ్జామ్ ప్యాడ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యతో పాటు భద్రతపై కూడా అవగాహన కలిగి ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా స్థానిక ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసిన సీపీ, హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన బాధ్యత మాత్రమే కాకుండా ప్రాణ రక్షణకు అత్యంత అవసరమని పేర్కొన్నారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, పోలీస్--ప్రజల సమన్వయంతోనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామాల్లో మాదకద్రవ్యాలు, జూదం, సైబర్ మోసాలు, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పర్యటనలో భాగంగా ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించిన సీపీ, కిట్ ఇన్‌స్పెక్షన్, పెండింగ్ ఫైళ్లు, కోర్ పోలీసింగ్, చట్ట అమలు, క్రైమ్ వెహికల్స్, క్రైమ్ ప్రాపర్టీ, రికార్డులు, ప్రభుత్వ ఆస్తులు, కేసుల దర్యాప్తు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో వేగం పెంచడంతో పాటు నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ప్రతిపాదిత ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించి, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందేలా త్వరితగతిన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదుపరి జమ్మి కుంట రూరల్ సర్కిల్ కార్యాల యాన్ని తనిఖీ చేసి, పెండింగ్ ఫైళ్లు, రికార్డులు, ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయ నిర్వహణ, పోలీసింగ్ పనితీరును సమీక్షిం చారు. ప్రతి అధికారి బాధ్యతా యుతంగా పనిచేస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందిం చాలని సూచించారు. ఈ కార్యక్ర మాల్లో హుజూరాబాద్ ఏసీపీ మాధవి, హుజూరాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, జమ్మికుంట రూరల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్, ఇల్లందుకుంట ఎస్సై ఎం. క్రాంతికుమార్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# కుక్క అడ్డు వచ్చి ఇద్దరికి గాయాలు



**శంకరపట్నం జులై: 21 పీపుల్స్ డైరీ:** మండలంలోని తాడికల్ బస్టాండ్ రాజీవ్ రహదారిపై మానకొండూరు మండలం వన్నారం గ్రామానికి చెందిన మద్దెల రాజేశ్వర్ 31 మరియు అతని అన్న మద్దెల రాజేష్ 40 తో కలిసి వన్నారం నుండి మక్త లో గల గంగ కావేరి సీడులో రోజు మాదిరిగానే పనికి వెళుచుండగా మార్గమధ్యలో తాడికల్ వద్ద కుక్క అడ్డు రావడంతో మోటార్ సైకిల్ అదుపుతప్పి కిందపడ్డారు. దీంతో రాజేశ్వర్ కుడి చేయికి తీవ్ర గాయం కాగా రాజేష్ కి స్వల్ప గాయంతో బయటపడ్డారు. అది చూసిన స్థానికులు 108 అంబులెన్సు కు ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి మరియు పైలెట్ మతి గోపికృష్ణ సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని క్షతగాత్రులను అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకవెళ్లారు.

# మున్సిపల్ చైర్మన్‌కి వినతి పత్రం అందించిన 5వ వార్డు ప్రజలు



**జమ్మికుంట జూలై 21 పీపుల్స్ డైరీ.** జమ్మికుంట పట్టణ పరిధిలోని 5వ వార్డు ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ని మర్యాదపూర్వకంగా కలిసి 5వ వార్డులోని కొన్ని గృహాలకు మిషన్ భగీరథ పైపులైన్ లేయలేదని వారి నివాస గృహాలకు మిషన్ భగీరథ పైపులైన్ వేయించగలరని వినతి పత్రం అందించారు సానుకూలంగా స్పందించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిధిలోని మిర్జిడు గ్రామాలు కొత్తపల్లి లో అమృత్ స్క్రీన్ ద్వారా నీటి సరఫరా కోసం పైప్ లైన్ వేస్తున్నారని అలాగే మీయొక్క నివాస గృహాలకు పైప్ లైన్ వచ్చేలా చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో యాట్ల అవినాష్, రమేష్, కాళోజీ లక్ష్మణ్, రమేష్, సంజీవ్, శ్రీనివాస్, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో మంత్రి పర్యటన

**భీమదేవరపల్లి జూలై 21 (పీపుల్స్ డైరీ ):** తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ నేడు మండలం లో పరిధిలో పలు అధికారిక, రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 06:00 గంటలకు భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో మార్నింగ్ వాక్. అనంతరం రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు. ఉదయం 09:00 గంటలకు ములకనూర్ లోని శ్రీ సాయి గార్డెన్‌లో సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై బి.ఎల్.ఏ లు, బి.ఎల్.ఏ సూపర్‌వైజర్లతో సమీక్షా సమావేశం. ఉదయం 11:30 గంటలకు భీమదేవరపల్లి మండలం వంగరలోని మాజీ ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు స్మృతి వనం పరిశీలన చేయనున్నారు.

# నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్ కి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ విజ్ఞప్తి



**భీమదేవరపల్లి జూలై 21(పీపుల్స్ డైరీ ):** హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల పరిధిలోని వ్యవసాయ భూములకు సాగునీరం దించేందుకు దేవాదుల ఎత్తిపోతల పథకం నార్త్ కెనాల్ ద్వారా వెంటనే నీటిని విడుదల చేయాలని బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ... ప్రస్తుత వానాకాలం సీజన్‌లో నీరు లేక ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లోని పంట పొలాలు ఎండిపోయే ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నార్త్ కెనాల్ ద్వారా సాగునీటిని పూర్తిస్థాయిలో విడుదల చేస్తేనే స్థానిక రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, పంటలను కాపాడుకోగలుగుతారని తెలిపారు. దేవాదుల నార్త్ కెనాల్ పరిధిలోని ఆయకట్టుకు తక్షణమే సాగునీరందించి, రైతులను ఆదుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు సిపిఐ తరఫున విజ్ఞప్తి చేశారు. మంత్రి వెంటనే స్పందించి తక్షణమే నీటి విడుదల ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

# నూతన తహాశీల్దార్ ని సత్కరించిన కాంగ్రెస్ శ్రేణులు



**దమ్మపేట, జూలై 21:** దమ్మపేట నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ట్రైనీ కలెక్టర్ మద్దినేని మురళీ ని మంగళవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసిన కాంగ్రెస్ పార్టీ దమ్మపేట టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చిలకా శ్రీను, సేవాదళ్ సభ్యులు గట్ల సర్వేశ్వరరావు, శంకరవర అయ్యప్ప, ఉల్వల రాంబాబు, బి.ఎల్.ఏ దేరంగుల శివ, కాంగ్రెస్ శ్రేణులు కందుల వెంకటేశ్వరరావు, దేవయ్య, మహాదేవ చారి. ఈ సందర్భంగా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేయాలని తహసీల్దార్ ని కోరారు. అందరికీ అందుబాటులో ఉంటూ మీ అమూల్యమైన సేవలు మండల ప్రజలకు, రైతులకు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని తెలియజేశారు.

# ఆరుతడి పంటల సాగుకు సూచనలు

**అక్కన్నపేటలో ఎల్‌నినోపై రైతులకు అవగాహన సబీహ వ్యవసాయ విస్తరణ అధికారి**



**అక్కన్నపేట, మండలం: (పీపుల్స్ డైరీ) జూలై 21 :** అక్కన్నపేట గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి సబీహా ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం, ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. కంది, పెసర, మినుము, నువ్వులు, జొన్న, సజ్జ, వేరుశెనగ వంటి ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అలాగే తక్కువ కాల వ్యవధి గల పంట రకాలను ఎంపిక చేసుకోవడం, నేలలో తేమను సంరక్షించే పద్ధతులు పాటించడం, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం, వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ సలహాల మేరకు సాగు పనులు చేపట్టాలని రైతులకు సూచించారు. ఎల్‌నినో ప్రభావం, ఆరుతడి పంటల సాగుపై రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జన్నారపు సంపత్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మహేష్, రైతులు పాల్గొన్నారు.

# ఎడాపెడా కరెంట్ కోతలు

**దోమలతో ఇబ్బంది పడుతున్నా ప్రజలు**

**రేగొండ జూలై 21 పీపుల్స్ డైరీ..** రేగొండ మండలంలో అనధికార విద్యుత్ కోతలు అధికమయ్యాయి. పల్లె, ప్రాంతాల్లో రోజురోజుకూ ఈ సమస్య తీవ్రమవుతోంది. అసలే అసలే వర్షాకాలం.. ఆపై దోమలు ఈగలు.. తరచూ కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. చిన్నపాటి గాలి వీచినా.. ఓ మోస్తరు వర్షం పడినా చాలు.. గంటల తరబడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. ఇక మారుమూల గ్రామాల్లో పరిస్థితి అయితే దారుణం. రెండు, మూడ్రోజుల పాటు కరెంట్ సరఫరా ఉండడం లేదు. దీంతో పల్లెలు అంధకారంలో మగ్గాల్సి వస్తోంది. తాగు, సాగునీరు తదితర వాటికి పల్లెవాసులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కొన్ని సందర్భాల్లో లైన్ మెయింటెన్స్ పేరిట అధికారికంగా గంటల తరబడి కోత విధిస్తున్నారు. మొత్తంగా ఎప్పుడు విద్యుత్ సరఫరా ఉంటుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులు, చిన్నారులు ఇళ్లలో ఉండలేక.. బయటకు రాలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని రేగొండ,చెన్నాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో అనధికార విద్యుత్ కోతలు ఎక్కువగా ఉన్నాయి. గోరికోతపల్లి మండలము నీ తదితర గ్రామాల్లోనూ పరిస్థితి దారుణంగా ఉంది. ఇటీవల గాలివాన బీభత్సానికి మండలంలో అనేక గ్రామాలు అంధకారంలోనే ఉన్నాయి. దీనిపై ట్రాన్స్‌కో ఈఈ వివరణ కోరగా.. మండలంలో ఎటువంటి విద్యుత్ కోతలు లేవు. సాంకేతిక సమస్యల కారణంగా అప్పుడప్పుడూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. అటువంటి సమయాల్లో యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తున్నాం. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం.' అని తెలిపారు.

# కేజీబీవీలో ఖాళీ సీట్ల భర్తీకి 25 న కౌన్సెలింగ్



**శంకరపట్నం జులై :21 పీపుల్స్ డైరీ:** మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల (కేజీబీవీ)లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈ నెల 25 న కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాట్లు ఎస్ ఓ మాధవి తెలిపారు. 6 వ తరగతిలో 15, 7వ తరగతిలో 10, ఇంటర్ ఎంపీసీ విభాగంలో 15, బైపీసీ విభాగంలో 10 సీట్లు ఉన్నాయని తెలియ జేశారు. అర్హత కలిగిన విద్యార్థినులు ఉదయం 9 గంటలకు తమ విద్యా ధ్రువ పత్రాలతో పాఠశాలలో హాజరుకావాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థినులు, తల్లిద ండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు




**చేగుంట, జూలై 21:** మెదక్ జిల్లా చేగుంటలో మంగళవారం గాంధీ చౌరస్తా వద్ద అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ సమక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించిన. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా దుబ్బాక కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ శంబూల శ్రీకాంత్ గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే దేశ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకుడిగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన సేవలు కాంగ్రెస్ పార్టీకి, దేశ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని కొనియాడారు. ఖర్గే మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేసేలా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మెన్ తాడేం వెంగళరావు, చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, మండల కాంగ్రెస్ పార్టి ఉపాధ్యక్షులు మసాయిపేట్ శ్రీనివాస్, దౌల్తాబాద్ ఏఎంసీ చైర్మన్ కనకయ్య యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం భవన నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే భూమి పూజ

- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలు సంతోషంగా ఉన్నారు
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**గజ్వేల్ ప్రతినిధి, జూలై 21:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలం మామిడ్యాల గ్రామంలో (ఆర్అండ్ఆర్ కాలనీ) నూతనంగా నిర్మించనున్న మహిళా సంఘం భవన నిర్మాణానికి మంగళవారం కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోందని, మహిళల సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతోనే ఈ మహిళా సంఘ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు నిజమైన అండ లభిస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పేదల సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ మండల మాజీ ప్రెసిడెంట్ తమ్ముని శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ఎల్ల పోచయ్య, వంటిమామిడి మార్కెట్ వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్తా, జిల్లా ప్రజాగల్ కాంగ్రెస్ ప్రజా సంఘటన అధ్యక్షుడు నర్సింహారెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ మోహన్, మండల మాజీ సర్పంచ్ సత్య చారి, ఉప సర్పంచ్ కృష్ణ, వార్డ్ మెంబర్లు ప్రదీప్ రెడ్డి, అనిల్ చారి, రంగయ్య, పచ్చిమట్ల కవిత, కృష్ణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు జీడికంట స్వామి, స్వామి, దాచారం రాజు, మహిళా సంఘ నాయకురాలు పి విజయ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ దుబ్బాకలో నిర్మించాలి

**ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతి**



**దుబ్బాక ప్రతినిధి, జూలై 21 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన స్కిల్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ను దుబ్బాక పట్టణంలో నిర్మించాలని కోరుతూ దుబ్బాక డెవలప్మెంట్ ఫోరమ్ అఖిలపక్ష నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిశారు. దుబ్బాక డెవలప్మెంట్ ఫోరమ్ అఖిలపక్ష నాయకులు మంగళవారం ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిని దుబ్బాక డెవలప్మెంట్ ఫోరమ్ అఖిలపక్ష నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన స్కిల్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ను దుబ్బాక నియోజకవర్గంలో ముఖ్యంగా దుబ్బాక పట్టణంలోనే ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి కూడా అఖిలపక్ష నాయకులతో కలిసి వారి విజ్ఞప్తిని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రంపై మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్, వైస్ చైర్ పర్సన్ ఆస సులోచన స్వామి, 2వ వార్డు కౌన్సిలర్ గంభీర్ పూర్ కనకరాజు, అధికం బాలకిషన్ కౌన్సిలర్లు కోస వెంకట స్వామి గౌడ్ 9వ వార్డు కౌన్సిలర్ వనం రమేష్, 11 వ వార్డు కౌన్సిలర్ నందల శ్రీకాంత్ బిఆర్ఎస్,12వ వార్డు కౌన్సిలర్ బండి శ్రీలేఖ రాజు,14వ వార్డు కౌన్సిలర్ తునికి సురేష్,15 వ వార్డు కౌన్సిలర్ అనంతుల భాగ్యమ్మ శ్రీనివాస్,16వ వార్డు కౌన్సిలర్ దేవుని రాజు,17వ వార్డు కౌన్సిలర్ చాంద్ మియా, 18వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి నరేందర్, 20 వ వార్డు కౌన్సిలర్ ఐరెని అఖిల సాయి తేజ గౌడ్, కో-ఆప్షన్ నెంబర్ ఆస యాదగిరి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి పంతులు, బీజేపీ పట్టణ అధ్యక్షులు గొల్ల శ్రీకాంత్ యాదవ్, దిశా బోర్డు కమిటీ మెంబర్ సుంకోజి ప్రవీణ్, దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, పాక్స్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లుగారి రామచంద్రారెడ్డి, పాక్స్ డైరెక్టర్ బోయ యాదగిరి, పోతారం గ్రామమాజీ సర్పంచ్ గడీల జనార్దన్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్న బిఆర్ఎస్

- లక్షల కోట్ల రూపాయలతో కూలిపోయే ప్రాజెక్టు కట్టిన కేసీఆర్
- అధికారం పోగానే బిఆర్ఎస్ నాయకులకు రైతులు గుర్తువచ్చారా
- మరో పది సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలి
- కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్




**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 21:** బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోలేదు కానీ ఇప్పుడు రైతుల పట్ల ఎమ్మెల్యే హరీశ్ రావు బిఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో మంగళవారం అత్తు ఇమామ్ మీడియాతో మాట్లాడుతూ 20 వేల కోట్ల రూపాయలతో పూర్తి అయ్యే ప్రాజెక్టును లక్ష కోట్ల రూపాయల అంచనాకు పెంచి కేసీఆర్ కుటుంబం కేటీఆర్, హరీశ్ రావు, కవిత ప్రజల సొమ్మును దోచుకున్నారని అన్నారు. ప్రజలకు లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టు కట్టిస్తున్నాం అని చెప్పి కూలిపోయే ప్రాజెక్టు కట్టిన ఘనత కేసీఆర్ కుటుంబానికి దక్కిందని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం కోసం ప్రజలను రైతులను రెచ్చగొడుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ కనుమరుగవడం ఖాయం అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ నపార్టీని ఎక్కడ మరిచిపోతారు అని తమ ఉనికి కాపాడుకునేందుకు నీచమైన రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. రైతులను మోసం చేయాలని, నీరు విడుదల చేయాలని రైతులను అడ్డం పెట్టుకుని రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ప్రాజెక్టు నుండి నీరు విడుదల చేస్తే కాళేశ్వరం ప్రాజెక్టుకు మరింత నష్టం జరుగుతుందని నిపుణులు చెబుతున్నారని అన్నారు. రైతులకు నీరు ఎప్పుడు అందించాలో ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలుసని అన్నారు. అధికారంలోకి రాగానే కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ చేయడం లేదని బిఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడు తున్నారని అన్నారు. ప్రాజెక్టు రిపేర్ కోసం పది సంవత్సరా లలో మీరు దోచుకున్న సొమ్మును ప్రభుత్వానికి ఇవ్వండని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర మీదని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతులను నట్టేట ముంచి పాదయాత్ర చేయడం సిగ్గుచేట న్నారు. అధికారం పోగానే బిఆర్ఎస్ నాయకులకు రైతులు గుర్తువచ్చారా అని ప్రశ్నించారు. మీరు చేసే దొంగ డ్రామాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలుసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీది రైతు సంక్షేమ ప్రభుత్వం అని తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడని ఆయన నాయకత్వంలో అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర బిఆర్ఎస్ ది అయితే, రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ది అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ ఘనత దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని మరో పది సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు. మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే బిఆర్ఎస్ నాయకుల తాట తీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలీముద్దీన్, మార్క సతీష్ కుమార్ గౌడ్, దాస అంజయ్య, వహాబ్, గయాసుద్దీన్, బంక చిరంజీవి, విజయ్ డానియేల్ , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న హుజూరాబాద్ పోలీసులకు ఘన సన్మానం

**పోలీసుల సేవాభావం అభినందనీయం -- పలువురు నాయకుల ప్రశంసలు**



**హుజూరాబాద్, జూలై 21 (పీపుల్స్ డైరీ) :** హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న పోలీసు సిబ్బందికి అందిన ఉత్తమ సేవా పురస్కారాల సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. ప్రజల సమస్యలను మానవీయ దృక్పథంతో పరిష్కరిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు కొనియాడారు.

**ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసుల ప్రత్యేక పాత్ర :** పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులను బాధ్యతాయుతంగా స్వీకరించి, ఇరు వర్గాలకు కౌన్సెలింగ్ నిర్వహించడం, చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించడం, వివాదాలను శాంతియుతంగా పరిష్కరించే దిశగా కృషి చేయడం వల్ల ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెరిగిందని వక్తలు పేర్కొన్నారు. నిష్పక్షపాత దర్యాప్తు, సమర్థవంతమైన కేసుల ఛేదనతో హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకొస్తోందని అన్నారు.

**అవార్డు గ్రహీతలకు శాలువాలతో సత్కారం :** గుడ్ వర్కింగ్ (బెస్ట్ పోలీస్) అవార్డులు అందుకున్న హెడ్ కానిస్టేబుల్ కె. రాజేశ్వరరావు, కానిస్టేబుల్ జె. మహేందర్, ఏఆర్ కానిస్టేబుల్ ప్రసాద్, కానిస్టేబుల్ బి. అంజలిలను హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ సమక్షంలో శాలువాలతో సత్కరించి, స్వీట్లు పంచి అభినందించారు.

**పాల్గొన్న ప్రముఖులు :** ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు రుద్రారపు రామచంద్రం, మారపెల్లి శ్రీనివాస్, తునికి వసంత్, ఎంఈఎఫ్ (మీుఎఱఅస్త్రు జుఎజూశ్రీశీవవం ఫీవఎవతీఫ్అశీఱ) నాయకులు కలువల మల్లయ్య, బీసీ నాయకురాలు దేవసాని ప్రియదర్శిని తదితరులు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు.

# నిరుద్యోగుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు



**హుజూరాబాద్, జూలై 21 (పీపుల్స్ డైరీ) :** నిరుద్యోగుల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి, ఆ పార్టీ నాయకులకు లేదని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ ఇమ్రాన్ విమర్శించారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో జరిగిన పరిణామాలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు.

**పేపర్ లీకేజీలు, నోటిఫికేషన్లపై విమర్శలు :** టీజీపీఎస్సీ (TGPSC) ప్రశ్నపత్రాల లీకేజీ బీఆర్ఎస్ పాలనలోనే జరిగిందని, ఉద్యోగ నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్లు కోర్టు వివాదాల్లో చిక్కుకోవడం కూడా అప్పటి ప్రభుత్వ వైఫల్యమేనని ఆయన ఆరోపించారు. నిరుద్యోగ భృతి ప్రకటించినప్పటికీ, ఒక్క నిరుద్యోగికీ భృతి అందించలేదని విమర్శించారు.

**నిరుద్యోగుల ఆత్మహత్యలపై ప్రశ్నలు :** ప్రవళిక, సునీల్ నాయక్ వంటి నిరుద్యోగుల ఆత్మహత్యలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని మహ్మద్ ఇమ్రాన్ ఆరోపించారు. ప్రవళిక ఆత్మహత్య ఘటనపై అప్పటి ప్రభుత్వ నాయకుల వ్యాఖ్యలను కూడా ఆయన ప్రస్తావించారు.

**ప్రస్తుత ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు తగవు :** ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు, విద్యార్థుల సంక్షేమం, నిరుద్యోగుల కోసం చేపడుతున్న చర్యలను గుర్తించాలని, నిరాధార ఆరోపణలు చేయకుండా బీఆర్ఎస్ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని మహ్మద్ ఇమ్రాన్ సూచించారు.

# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టండి!

## మాన్‌సూన్ బృందాల సహకారంతో పని చేయండి - బల్దియా కమిషనర్ టి.వెంకన్న





**మట్టెవాడ, జూలై 21 (పీపుల్స్ డైరీ):** విస్తృతంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు. నగర పరిధిలోని లోతట్టు ప్రాంతాలైన తిరుమల బార్ జంక్షన్, ఎన్జీఓస్ రోడ్డు, ఎస్.బిహెచ్ కాలనీ, రామకృష్ణ కాలనీ, కాకతీయ కాలనీ, బొంది వాగు, శివనగర్, మైసయ్య నగర్, సాయి గణేష్ నగర్, వడ్డేపల్లి చెరువు, 12 మోరీలు ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతంగా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న ప్రస్తుత తరుణంలో నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలవకుండా ఇంజనీరింగ్ కు చెందిన మాన్ సూన్ టీమ్స్ సహకారంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే తొలగించాలని చిన్న చిన్న గల్లీలోని డ్రైన్ లో నీరు నిలిచి ఉండకుండా అవసరం మేరకు డీ సిల్టింగ్ ప్రక్రియ చేపట్టి నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, ప్రధాన రోడ్లపై శానిటేషన్ పక్కాగా జరిగేలా చూడాలని డివైడర్‌ల మధ్యలో చెత్త, మొక్కల ఆకులు పేరుకు పోకుండా తొలగించాలని వీటితో పాటు లింక్ రోడ్‌ల శుభ్రతపై దృష్టి సారించాలని స్వీపింగ్ మిషన్ లు మరమ్మత్తులకు గురి కాకుండా చూడడంతో పాటు అట్టి మిషన్ పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, శానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను తదితరులు ఉన్నారు.



## బీఆర్ఎస్ నేత సుధాకర్‌కు చల్లా పరామర్శ

**ఆత్మకూర్, జూలై 21 (పీపుల్స్ డైరీ) :** ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జిల్లపెల్లి సుధాకర్ ఇటీవల ప్రమాదంలో గాయపడగా, ఆయనను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మంగళవారం పరామర్శించారు. సుధాకర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, త్వరగా కోలుకుని ప్రజాసేవలో మళ్లీ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకుడు గోవిందు రామస్వామిని కూడా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అవసరమైన వైద్య చికిత్స తీసుకుని త్వరగా కోలుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమార స్వామి, గూడెప్పాడు ఏఎంసి మాజీ చైర్మన్ లు కాంతాల కేశవరెడ్డి, రాధా రవి, సర్పంచ్ మందపల్లి మరియా ప్రసాద్, తోట లక్ష్మి కుమారస్వామి, మాజీ సర్పంచులు కమలా రాజేశ్వరరావు, కోరే లలిత రమేష్, నాయకులు మందపల్లి రవి, తోట శేఖర్, కలకోట్ల రాజేష్, ప్రవీణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు



## కోయ భాషా అంటే ప్రకృతితో ఉన్న అనుబంధానికి ప్రతీక

### తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేబోయిన వెంకటనారాయణ

**కరకగూడెం, జూలై 21 (పీపుల్స్ డైరీ) :** ప్రపంచ కోయ భాషా దినోత్సవం సందర్భంగా తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న కోయ ఆదివాసీ సోదర సోదరీమణులందరికీ తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేబోయిన వెంకటనారాయణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోయ భాష అనేది కేవలం సంభాషణకు మాత్రమే పరిమితమైన భాష కాదు; అది కోయ జాతి చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, జీవన విధానం, ప్రకృతితో ఉన్న అనుబంధానికి ప్రతీక అని అన్నారు. ఒక జాతి మనుగడకు భాషే మూలాధారం అని, భాషను కోల్పోతే ఆ జాతి తన ప్రత్యేక గుర్తింపును కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ప్రస్తుత కాలంలో ఆధునిక జీవనశైలి, పట్టణీకరణ, ఇతర భాషల ప్రభావం వల్ల కోయ భాష మాట్లాడే వారి సంఖ్య క్రమంగా తగ్గుతుండడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ప్రతి కోయ కుటుంబంలో పిల్లలకు చిన్నప్పటి నుంచే కోయ భాషను నేర్పించాలని, ఇంట్లో కోయ భాషలోనే మాట్లాడే అలవాటు పెంపొందించాలని సూచించారు.ప్రభుత్వం కోయ భాష పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, పాఠశాల స్థాయిలో మాతృభాషలో బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని, కోయ భాషలో పాఠ్యపుస్తకాలు, నిఘంటువులు, జానపద సాహిత్యం, గేయాలు, కథలు, చరిత్రను సేకరించి భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. అలాగే కోయ భాష పరిశోధన, డిజిటల్ రూపంలో భద్రపరిచే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ప్రతి ఆదివాసీ యువకుడు, యువతి తమ మాతృభాషపై గర్వపడాలని, కోయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, జానపద కళలను కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భాషను కాపాడటం అంటే మన అస్తిత్వాన్ని, మన చరిత్రను, మన భవిష్యత్తును కాపాడటమే అని అన్నారు. చివరగా ప్రపంచ కోయ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మరోసారి యావత్ ఆదివాసీ సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, కోయ భాష చిరస్థాయిగా వర్ధిల్లాలని, భావితరాలకు వారసత్వంగా అందాలని ఆకాంక్షించారు.

## మహిళా సంఘాల ఏర్పాటుపై దృష్టి సారించాలి

### ఉమ్మడి జిల్లా మెప్మా అధికారుల సమావేశంలో ఏఎండి యాదగిరిరావు



**మట్టెవాడ, జూలై 21 (పీపుల్స్ డైరీ):** మెప్మా అధికారులు నూతన మహిళా సంఘాల (ఎస్ హెచ్ జీ) ఏర్పాటుపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని మెప్మా అడిషనల్ మిషన్ డైరెక్టర్ (ఏఎండి) యాదగిరి రావు అభిప్రాయ పడ్డారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మెప్మా అధికారులతో వివిధ అంశాలపై నిర్వహించిన సమావేశంలో ఏఎండి పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న మహిళా సంఘాలు కాకుండా అదనంగా 30% సంఘాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఇందుకోసం మెప్మా అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలని, రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 2 లక్షల 2 వేల ఎస్ హెచ్ జీ గ్రూపులు మాత్రమే ఉన్నాయని రాష్ట్ర జనాభాతో పోలిస్తే ఈ గ్రూపుల సంఖ్య అత్యల్పమని, ఎస్ హెచ్ జీ సంఘాల ఆదాయ వ్యయాల నిర్వహణకు 33 రకాల పుస్తకాలను అవసరం అని రాష్ట్ర అవతరణకు ముందు 2011లో ఇట్టి పుస్తకాలను అందచేయడం జరిగిందని, ఇట్టి అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళిన నేపథ్యంలో ఎస్ హెచ్ జీ సంఘాలకు ఉచితంగా అందచేయడానికి రూ.30 కోట్లను కేటాయించి వాటిని ఎస్ హెచ్ జీ గ్రూపులకు ఉచితంగా అందించాలని ఆదేశించారని అట్టి పుస్తకాలను త్వరలోనే అందచేస్తామని, పట్టణ ప్రాంతాల్లోని స్లమ్ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద పిల్లలకు అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించడానికి రాష్ట్ర వ్యాప్తంగా టౌన్ లెవెల్ టాస్క్ ఫోర్స్ (టిఎల్.టి) బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాను ఎంపిక చేయడం జరిగిందని కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ ఆర్)లో భాగంగా జిల్లా కలెక్టర్‌లు చైర్మెన్‌లుగా సంబంధిత నగరాల కమిషనర్‌లు వైస్ చైర్మెన్‌లుగా మెప్మా అధికారులు, సిబ్బందితో కమిటీలు వేయడం జరుగుతుందని అట్టడుగు స్థాయిలో ఉండే పిల్లలకు అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఏఎండి తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డైరెక్టర్ వెంకటేశ్వరావు, మెప్మా పిడి రాజేశ్వర్, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, డిఎంసిలు రజిత రాణి, రేణుక, విజయ, రాజేశ్వరి, ఇంచార్జి డిఎంసి హర్షవర్ధన్, ఏడిఎంసిలు వహీద, సతీష్, టిఎంసిలు రమేష్, వెంకట్ రెడ్డి, సిఓలు సకినాల రమేష్, ప్రవీణ్, శ్రీలత, రమాదేవి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి పరకాల కాంగ్రెస్ నేతలు

### సేవాదళ్ జాతీయ సమావేశానికి తరలివెళ్లిన ప్రతినిధులు




**ఆత్మకూర్, జూలై 21 (పీపుల్స్ డైరీ) :** అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించనున్న జాతీయ స్థాయి సమావేశానికి పరకాల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, సేవాదళ్ ప్రతినిధులు మంగళవారం తరలివెళ్లారు. రైలుమార్గం ద్వారా ఢిల్లీ బయలుదేరిన నేతలకు రైల్వే స్టేషన్‌లో పార్టీ కార్యకర్తలు ఘన వీడ్కోలు పలికారు. పార్టీ జెండా లు, బ్యానర్లతో నాయకులు నినాదాలు చేశారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమ కొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాంరెడ్డి, పరకాల నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు ఏరుకొండ రవీందర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు బొచ్చు చందర్, నడికూడ మండల అధ్యక్షుడు కుమారస్వామి తదితరులు ఢిల్లీకి వెళ్లారు. సేవాదళ్ సమావేశంలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ రాజకీయ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చర్చించనున్నట్లు నాయకులు తె లిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, కార్యకర్తలు గ్రామస్థాయి నుంచి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## పూర్వ పాఠశాలపై ప్రతి ఒక్కరు బాధ్యత కలిగి ఉండడం శ్రేయస్కరం



**గోవిందరావుపేట, జూలై 21(పీపుల్స్ డైరీ) :** విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలపై ప్రతి ఒక్కరు బాధ్యత కలిగి ఉండాలని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ అన్నారు. సతీష్ మాట్లాడుతూ పదవ తరగతి పసరప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించడం జరిగిందని ఆరోజు చదివిన చదువు సార్థకం కావాలంటే ఒక స్థాయిలో ఉన్నానని ఆయన అన్నారు. పూర్వ విద్యార్థులు పస్రా జిల్లా పరిషత్ పాఠశాల ఆదర్శ గట్టంగాఆదర్శ ఘట్టం గా నిలుస్తుందని తెలిపారు, వైష్ణవ పంచాయతీ పూర్వ విద్యార్థి మాట్లాడుతూ పాఠశాల అంటే కేవలం నాలుగు గోడల మధ్య సాగే చదువు మాత్రమే కాదు అది ఊరి భావితరాల రూపురేఖలను తీర్చిదిద్దే దేవాలయమ ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరతను అధిగమించడానికి, ఎదురయ్యే స్థానిక సమస్యలను పరిష్కరించడానికి పూర్వ విద్యార్థుల సంఘం కీలక భూమిక పోషించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి .శ్రీనివాస్,ఓ ఎస్ ఏ అధ్యక్షులు శ్రీ కాట్రగడ్డ సతీష్ ,ప్రధాన కార్యదర్శి శ్రీ బొబ్బ క్రాంతి,ఉపాధ్యక్షులు శ్రీ పొదిల్ల చిట్టిబాబు , శ్రీ అంతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి శ్రీ బీరెడ్డి సాంబశివ, సంయుక్త కార్యదర్శి శ్రీ కర్ర సాంబశివుడు , శ్రీ అజీజ్, సంఘటన కార్యదర్శి శ్రీ ఏనుగు రవిందర్ రెడ్డి ,ప్రచార కార్యదర్శి శ్రీ మద్దినేని రామరాజు, పూర్వవిద్యార్థి ప్రతినిదులు కొమరపాలం సమ్మేశ్వర్రావు , పిచ్చేశ్వర్రావు , నిడిమోలు శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఓరుగల్లు ముద్దుబిడ్డ మణికంఠకు ఘన సత్కారం



**మట్టెవాడ, జూలై 21 (పీపుల్స్ డైరీ):** జపాన్‌లో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో ప్రతిభ కనబరిచి ఒక గోల్డ్ మెడల్, ఒక సిల్వర్ మెడల్ సాధించిన ఓరుగల్లు యువ ప్రతిభ గడదాసు మణికంఠను ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా మంగళవారం బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అకాడమీని సందర్శించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. గత 20 సంవత్సరాలుగా మార్షల్ ఆర్ట్స్‌లోని పది రకాల విద్యలను అభ్యసిస్తూ, వందలాది మంది చిన్నారులకు ఆత్మరక్షణ కళలో శిక్షణ అందిస్తూ మణికంఠ విశేష సేవలందిస్తున్నారు. ఇప్పటివరకు 23 రాష్ట్రాలలో జరిగిన జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని సుమారు 350కి పైగా పురస్కారాలు అందుకోవడం ఆయన ప్రతిభకు నిదర్శనం. అలాగే తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి అధికారిక "పోక్సో యాక్ట్ సెల్ఫ్ రియలిస్టిక్ డిఫెన్స్ ట్రైనర్"గా అర్హత సాధించడం ఓరుగల్లు ప్రజలకు గర్వకారణంగా నిలిచిందన్నారు.ఎఈ సందర్భంగా దేశ గౌరవాన్ని, తెలంగాణ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన మణికంఠను, వారి తల్లిదండ్రులను సత్కరించి, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, అన్ని విధాలా అండగా ఉంటామని ఎర్రబెల్లి ప్రదీప్ రావు హామీ ఇచ్చారు.

## కల్వల, మోడల్ స్కూల్లో మెగా హెల్త్ క్యాంప్




**కేసముద్రం, జూలై 21 (పీపుల్స్ డైరీ) :** మండలం కల్వల మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ పరిమి నవీన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ 71 మంది విద్యార్థులను పరీక్షించి జలుబు, దగ్గు, జ్వరంతో ఉన్న విద్యార్థులకు మందు గోళీలు , స్థానికులు పంపిణీ చేశారు విద్యార్థులు శుభ్రతను పాటించవలసింది సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి అన్నం తినే ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడగాలని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో హెల్త్ కేర్ ప్రవళిక, ఆశా కార్యకర్తలు నాగమణి, పూజారి పద్మ, స్టాఫ్ నర్స్ తరుణ్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఫిలిప్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలనే వేసుకోవాలి : సర్పంచ్

**దుగ్గొండి, జూలై 21(పీపుల్స్ డైరీ) :** దుగ్గొండి మండలం, మర్రిపల్లి గ్రామంలో ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా ఉంటాయని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు,రైతులు తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి గాజుల శ్యామ్ సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ డ్యాగం సుజాత సుధాకర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటలను వేయాలని రైతులకు సూచించారు,కార్యక్రమంలో ఏఈఓ భారతి గ్రామస్తులు,రైతులు పాల్గొన్నారు.



# ఉగ్రా నిత్యా క్రమంలో భద్రకాళి మాత

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నాయిని దంపతులు





**మట్టెవాడ, జూలై 21 (పీపుల్స్ డైరీ):** వరంగల్ మహానగరంలో పరమ పావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోరీత్సవములు మంగళవారంతో ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి ఉగ్రా నిత్యా గాను షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని శివదూతీమాత గాను అలంకరించి పూజారాధనలు నిర్వహించారు. ఏ తిథికి ఏ దేవత ఆది దేవతో ఆ దేవతను ఆరాధించడం వల్ల ఆ రోజంతా శుభప్రదమౌతుందని జ్యోతిశ్శాస్త్రం చెప్పడం వల్ల ఈరోజు మంగళవారం కావడం వల్ల భక్తులందరికీ ఈరోజు శుభప్రదం కావాలని ఆలయంలో అర్చకులు ముందుగా సుబ్రహ్మణ్య ఆరాధన జరిపారు. దశ మహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి ఏడవ రోజుకు ఆది దేవత ఉగ్రామాత, ఈమెను ఉగ్రతారా అని కూడా అంటారు. ఈమెయే శ్రీరాముని చైతన్య శక్తిగా తంత్రాలు చెబుతున్నాయి. ఈమెను ఉపాసించిన వారికి సామ్రాజ్యైశ్వర్యము, శత్రువిజయము, కలుగుతాయి. అట్లాగే షోడశీ క్రమాన్ని అనుసరించి ఏడవ రోజుకు ఆదిదేవత శివదూతి అమ్మవారు. అమ్మవారి జ్ఞానశక్తిని శివదూతి మాతగా అలంకరించి ఆరాధించారు. అమ్మవారు రాక్షసులను పాతాళానికి వెళ్ళిపోయి జీవించమని తనమాటగా చెప్పమని శంకరుని శుంభాసురుని దగ్గరికి దూతగా పంపుతుంది. అప్పటి నుండి అమ్మవారిని శివదూతిగా శాస్త్రాలు కీర్తించాయి. శివదూతి అమ్మవారిని సేవించడం వల్ల అపరిష్కృతంగా ఉన్న వ్యవహారా లన్నీ చక్కబడతాయని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తన జన్మోత్సవం సందర్భంగా కుటుంబ సమేతంగా ఉదయం 5 గంటలకు ఆలయానికి విచ్చేసి అమ్మవారికి విశేష అభిషేక, అర్చనాదులు నిర్వహింపచేశారు. పూజా నంతరం ఆలయ అర్చకులు, వేదపండితులు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి దంపతులకు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారికి శేషవస్త్రములు బహూకరించారు. అనంతరం 8 గంటలకు వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతారెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించారు. పూజానంతరం అర్చకులు వేదాశీర్వచనం నిర్వహించి శేషవస్త్రాలు అందచేశారు. ఈరోజు సుమారు 10 వేల మంది అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా దధ్యోదనం, శనగపిండితో ప్రత్యేకంగా చేసిన హల్వాను భక్తులకు వితరణ జరిపారు.

# ప్రైవేటీకరణ 'టెండర్లు రద్దు చేయండి'

వర్షంలో గొడుగులతో ఉద్యోగుల నిరసన

కేటీపీపీ ప్రధాన గేటు ఎదుట ఆందోళన

రూ.255 కోట్ల టెండర్ ప్రక్రియ రద్దు చేయాలని డిమాండ్

పట్టించుకోకపోతే ఉద్యమం ఉధృతం




**గణపురం, జూలై 21 (పీపుల్స్ డైరీ) :** వైటీపీఎస్‌లో బొగ్గు, బూడిద (కోల్ అండ్ యాష్ హ్యాండ్లింగ్) విభాగాల నిర్వహణను రూ.255 కోట్ల వ్యయంతో మూడు సంవత్స రాల పాటు ప్రైవేటీకరణకు అప్పగించే టెండర్ ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేటీపీపీలో విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు చేపట్టిన ఆందోళన మంగళవారం 25వ రోజుకు చేరుకుంది. టీజీపీఈ జేఏసీ పిలుపు మేరకు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి, కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గొడుగులు పట్టుకుని ప్రధాన గేటు ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ... విద్యుత్ సంస్థల్లో కీలకమైన ఆపరేషన్ విభాగాలను ప్రైవేటీకరించడం వల్ల ఉద్యోగ భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పనిభారం అసమానంగా పెరగడంతో పాటు అనుభవజ్ఞులైన సిబ్బందిని పక్కన పెట్టే పరిస్థితులు ఏర్పడతాయని, భద్రతా ప్రమాణాలు కూడా దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ప్రజారంగ సంస్థలను బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రైవేటీకరణ చర్యలు చేపట్టడం సంస్థ భవిష్యత్తుతో పాటు కార్మికుల హక్కులకు విరుద్ధమని పేర్కొన్నారు. బొగ్గు, బూడిద విభాగాల ప్రైవేటీకరణ టెండర్ ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇది ఒక్క వైటీపీఎస్‌కే పరిమితమైన సమస్య కాదని, భవిష్యత్తులో విద్యుత్ రంగంలోని ఇతర విభాగాలను కూడా అవుట్‌సోర్సింగ్ లేదా ప్రైవేటీకరణ పేరుతో బలహీనపరిచే ప్రయత్నాలకు ఇది నాంది కావచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను యాజమాన్యం పట్టించుకోని పక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని యూనియన్ల ఇంజనీర్స్ అసోసియేషన్ ల ప్రతినిధులు, ఉద్యోగులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## సర్ ప్రాముఖ్యతపై అవగాహన

**మొగుళ్ళపల్లి, జూలై 21(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో సర్ ప్రాముఖ్యతపై తాసిల్దార్ జాలి సునీత మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ గ్రామ ప్రజలకు ఓటరు జాబితా సవరణపై అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ జాలి సునీత మాట్లాడుతూ. సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్) కార్యక్రమంలో భాగంగా మొగుళ్ళపల్లి గ్రామంలోని ప్రజలకు సర్ ఫారాల ప్రాముఖ్యతను వివరించి, ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలను సవరించుకొని అవసరమైన సర్ దరఖాస్తు ఫారాలను 2026 ఆగస్టు 03వ తేదీలోపు తప్పనిసరిగా పూర్తి చేసి సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు నమోదు, వివరాల సవరణ లేదా ఇతర మార్పులకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారులను సంప్రదించి నిర్ణీత గడువులోపు దరఖాస్తు పూర్తి చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ మాట్లాడు తూ ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటరు వివరాలను సరిచేసుకోవాలని, గ్రామంలోని ప్రతి అర్హుడూ సర్ ఫారాన్ని గడువులోపు పూర్తి చేసి సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ ఈ కార్యక్రమానికి సహకరించి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు ఆర్ ఐ. శివరామకృష, రెవెన్యూ, జిపి సిబ్బంది పాల్గొన్నారు.

## సర్ ఫారాలు నింపి బిఎల్ఓ లకు అందజేయాలి



**చిట్యాల, జూలై 21 (పీపుల్స్ డైరీ) :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణ సర్ ప్రక్రియలో భాగంగా చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఓ లతో కలిసి మంగళవారం ఇంటింటికి వెళ్లి ఓటరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రతి ఓటర్ సర్ ఫారం తప్పనిసరిగా పూర్తిస్థాయిలో నింపి బిఎల్వో లకు అందజేయాలని లేని యెడల ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల బూత్ లెవెల్ పర్యవేక్షకులు తిప్పిరెడ్డి కృష్ణా రెడ్డి దొంతుల శ్రీనివాస్ చిట్యాల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ మాజీ సర్పంచ్ చిలుకల రాయకోమురు మాజీ ఎంపీటీసీలు దబ్బేట అనిల్ కట్కూరి పద్మ నరేందర్ బుర్ర శ్రీనివాస్ ఏలేటిరామయ్య పల్లి సర్పంచ్ కొడారి అశోక్ మాజీ ఎంపీటీసీ గుర్రపు సునీత తిరుపతి వార్డు సభ్యులు శనిగరపు మొగిలి అల్లం అనూష రాజు బుర్ర మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ విద్యతో సాంకేతిక పరిజ్ఞానం

ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్ల ప్రారంభం



**చిట్యాల, జూలై 21 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని నైన్ పాక గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించేందుకు ఏర్పాటుచేసిన నాలుగు కంప్యూటర్లను మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి గ్రామ సర్పంచ్ నక్క భాస్కర్ మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాముకుంట్ల తిరుపతయ్య మాట్లాడుతూ విద్యార్థులకు కంప్యూటర్ విద్యతో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు నాలుగు కంప్యూటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా కంప్యూటర్ విద్యతోపాటు విద్యా వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కంప్యూటర్ నాలెడ్జ్ ద్వారా విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలు పెంపొందించడంతోపాటు ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలకు ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయు డు సుధాకర్ ఉపాధ్యాయులు సదానందం శ్యాంసుందర్ ఇక్రామ్ గవాస్కర్ హసీనా సిఆర్పి తిరుపతి విద్యార్థులు పాల్గొన్నారు.

## పీఎం సూర్యఘర్ పథకంపై అవగాహన



**మట్టెవాడ, జూలై 21 (పీపుల్స్ డైరీ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు కుందూరు గోపాల్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీ రెడ్కో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గందం రాజేందర్ ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గృహాలపై సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులలో ఆదా, కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ ప్రయోజనాలు, వ్యక్తిగత ఆర్థిక లాభాలతో పాటు పర్యావరణ పరిరక్షణ, శిలాజ ఇంధనాలు (బొగ్గు, పెట్రోలియం ఉత్పత్తులు) వినియోగం తగ్గించడం, విదేశీ ఇంధన దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి ప్రతి పౌరుడు చేయగల సహకారం గురించి డిఈఈ రాజేందర్ వివరించారు. అనంతరం పీఎం సూర్యఘర్ పథకానికి సంబంధించిన సమాచార బ్రోచర్లను సంఘ సభ్యులకు పంపిణీ చేసి, అర్హులైన ప్రతి కుటుం బం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజేందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సంజీవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పిండి కుమార స్వామి, ఉపాధ్యక్షులు నయీముద్దీన్, శ్రీమతి సరళాదేవి, కార్యదర్శులు పెద్ది ఆంజనేయులు, శేషయ్య, నారాయణరావు, జగదీశ్వర్ రెడ్డి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని భవిష్యత్‌కు మొక్కలే పెట్టుబడి

సింగరేణి సంస్థ ప్రణాళిక, ప్రాజెక్టుల విభాగ డైరెక్టర్ వెంకటేశ్వర్లు



**గణపురం, జూలై 21 (పీపుల్స్ డైరీ) :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని సింగరేణి సంస్థ ప్రణాళిక, ప్రాజెక్టుల విభాగ డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు అన్నారు. బొగ్గు నియంత్రణ సంస్థ, బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మంగళవారం గణపురం మండలంలోని కేటీకే ఓసీ-3 ప్రాజెక్టు ప్రాంగణంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొక్కల పెంపకం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, పచ్చని వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. గనుల ప్రాంతాల్లో పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు సింగరేణి సంస్థ ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రతి ఉద్యోగి, ప్రజలు మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి మహావృక్షాలుగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకోవాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో కేటీకే ఓసీ త్రీ ప్రాజెక్టు అధికారి రామస్వామి, ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు, ఓసీ ఆపరేషన్స్ మేనేజర్ సంపత్, యూజీ ప్రతినిధి సునీల్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు రమేష్, ఐఎన్‌టీయుసీ నాయకులు మధుకర్ రెడ్డి, ఓసీ పిట్ కార్యదర్శులు కృష్ణారెడ్డి, హరికృష్ణ, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న జయముఖి కాలేజీ

కాలేజీ యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి : డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్




**నర్సంపేట, జూలై 21 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లోని జయముఖి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు గత రెండు నెలలుగా ప్రాక్టికల్స్, సెమిస్టర్లు నిర్వహించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస ముదిరాజ్ తో పాటు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు గుర్రం అజయ్ లు కాలేజీ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను కలిసి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ కాలేజీ మేన్ గేట్ వద్ద నిరసన తెలుపు తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి ఏమీ జరిగిందని తెలుసుకోగా కాలేజీ నిర్వాహకులు గత రెండు నెలలుగా సెమిస్టర్, ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించడం లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారని సంవత్సరం కాలం చదువుకొని పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారు అని రెండు నెలలుగా ఎదురు చూస్తున్న ఆ విద్యార్థు ల కళ్లలోని ఆవేదన చూస్తే మా మనుసులు చలించాయని అన్నారు. విద్యార్థుల నుండి అనేక రూపాల్లో ఫీజుల పేరిట భారీగా వసూలు చేసి దండుకుని సకాలంలో పరీక్షలు నిర్వహించకపోవడం చాలా దుర్మార్గమని కాలేజీ యజ మాన్యం వారి అంతర్గత సమస్యలను విద్యార్థులపై చూపించడం వారిని అయోమయానికి గురి చేయడం యాజమాన్యం హేయమైన చర్య అని విమర్శించారు. గత రెండు నెలల నుండి విద్యార్థులకు పరీక్ష లు నిర్వహించకపోవడం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి ఫలితం లేకుండా పోయిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ పరీక్షలు సకాలంలో నిర్వహించకుండా కాలేజీకి రాకుండా తప్పించుకుని తిరుగుతు న్నారని విద్యార్థులు తెలిపారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఉన్నత విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ జయముఖి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థుల పరీక్షలు నిర్వహించాలని డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక నర్సంపేట ఎమ్మెల్యే కూడా విద్యార్థుల పరీక్షల పట్ల చొరవ తీసుకోవాలని సూచించారు. బీసీ సంక్షేమ సంఘం మరియు విద్యార్థి సంఘాలతో కలిసి 23వ తేదీన విద్యార్థులతో నర్సంపేటలోని వరంగల్ రోడ్‌లో గల అమర వీరుల స్థూపం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు గుర్రం అజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి, బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, బీసీ నాయకులు గట్ల నర్సింహరాములు బీసీ సంఘం నాయకులు విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

లక్నవరం ఆయకట్టు కింద

## వరి నాట్లు ప్రారంభం

**గోవిందరావుపేట, జులై 21(పీపుల్స్ డైరీ) :** మండల పరిధి లక్నవరం సరస్సుకింద గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దయ్యాలవాగు పరివాహక ప్రాంతం ఇరువైపులా, లక్నవరం సరస్సు కింద వరి నాట్లు ప్రారంభమయ్యాయి, ఈ రెండు రోజులు వర్షాలు సరిగా కురవనట్లయితే నారుమల్లకు నీళ్లు లేక ఎండిపోయే దుస్థితి ఏర్పడేదని పలువురు ఆయకట్టు రైతులు చర్చించుకుంటున్నారు, ఈ ఈ సంవత్సరం జూలై నెల పూర్తికావస్తున్నప్పటికీ భారీ వర్షాలు కురవకపోవడంతో లక్నవ రం సరస్సులో నీటిమట్టం సుమారు 19 అడుగుల ఉందని పలువురు రైతులు చెబు తున్నారు. వర్షాలు సరిగా కురవనట్ల యితే ఆయకట్టు కింద వేలాది ఎకరాల వరి పొలాలు బీడు భూములుగా మారే పరిస్థితి నెలకొంటుందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నీటిని లక్నవరం సరస్సులోకి మళ్లించి రైతులను నష్టపోకుండా చూడా ఆయకట్టు రైతులు ప్రభుత్వానికి నటి కోరుతున్నారు.





## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన

**- మధు వంశీకృష్ణ**

**చిట్యాల, జూలై 21 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదు మడమ తిప్పదు అని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీల ను అమలు చేస్తూ అభివృద్ధి దిశగా సాగుతుందని కాంగ్రెస్ పార్టీ జయశం కర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ మొకిరాల మధువంశీ కృష్ణ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ దేశం లో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ అర్హులకు పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభు త్వంలో పథకాల అమలుతో న్యాయం జరుగు తుందన్నారు. జిల్లాలో వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అలాగే ఎల్ఓసిల ద్వారా స్థానిక భూపా లపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారా యణ రావు ఆర్థికంగా పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా కూడా ప్రభుత్వ పథకాలను ఆపకుండా ప్రజా సంక్షేమ అభివృద్ధి పనులను కొనసాగిస్తూ దేశంలోనే డైనమిక్ సీఎం గా రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తున్నా రని తెలిపారు.

## విలేకరులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**- మారపల్లి మల్లేష్**



**చిట్యాల, జూలై 21 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల టేకుమట్ల మండలాల్లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న విలేకరులందరికీ అక్రిడేషన్ కార్డులతో సంబంధం లేకుండా మండల కేంద్రాల్లో ఇంటి స్థలాలు కేటాయించా లని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. మంగళ వారం ఆయన మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రభు త్వ సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి చేరవేస్తూ నిబద్ధతతో పనిచేస్తూ నిరంతరం వార్తలను అందిస్తున్న పత్రికా విలేకరులందరికీ ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి శాసనసభ్యులు మండల ఎమ్మార్వోలు చొరవ చూపాలని ఆయన కోరారు.

# కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

## ఏన్కూరులో సిపిఎం ఆందోళన



**ఏన్కూరు, జులై 21 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని జరిగిన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు .నిన్న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థిని విద్యార్థులు శాంతియుతంగా ధర్మేంద్ర ప్రధాన్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపడుతుంటే విద్యార్థిని, విద్యార్థులపై పోలీసులు కర్కశంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన అన్నారు. ఇటీవల జరిగిన నీట్ పరీక్ష పత్రంలో అవకతవకలు జరిగాయని గత 22 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న వాంగ్ చుక్ కు మద్దతుగా విద్యార్థిని ,విద్యార్థులు శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపడితే కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించి విద్యార్థులపై లాటి చార్జి జరిపిందని ఇది నియంతృత పాలనకు నిదర్శనం అని ఆయన అన్నారు .విద్యార్థులపై లాఠీచార్జి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని ఎన్ ఏ టి సంస్థను వెంటనే రద్దు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇలాంటి నిరంకుశ పాలనను కొనసాగిస్తే సిపిఎం చూస్తూ ఊరుకోదని వెంటనే ఉద్యమాలు చేపడతామని ఆయన అన్నారు .వెంటనే నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే ప్రకటన చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో రేపల్లెవాడ మాజీ ఎంపీటీసీ సభ్యులు భూక్య లక్ష్మ ,సిపిఎం మండల కమిటీ సభ్యులు ఏర్పుల రాములు ,బుజ్జాల వెంకటేశ్వర్లు ,కాలంగి నాగయ్య ,సూడే ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ కాలిన 24 గంటల్లోనే మరమ్మతులు



**కరకగూడెం, జూలై 21(పీపుల్స్ డైరీ) :** కరకగూడెం మండలం రఘునాథపాలెం పంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామాల్లో విద్యుత్ సరఫరా చేస్తున్న సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ అకస్మాత్తుగా కాలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో గ్రామాల్లో చీకట్లు అలుముకుని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ాజు రాజశేఖర్ వెంటనే స్పందించారు. పై అధికారులతో సమన్వయం చేసుకుని ప్రత్యేక చొరవ చూపి, 24 గంటల వ్యవధిలోనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పూర్తయిన వెంటనే గిరిజన గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించిన ఏఈ రాజశేఖర్ చొరవను గ్రామస్తులు అభినందించారు. టైంలో స్పందించి చీకట్లు తొలగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫుల్ వీల్స్‌తో రోడ్లకు నష్టం కలిగించే వారిపై చర్యలు : ఎస్సై సంధ్య



**ఏన్కూరు జూలై 21 (పీపుల్స్ డైరీ) :** ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం నిర్మించిన రహదారులను ఉద్దేశపూర్వకంగా లేదా నిర్లక్ష్యంగా దెబ్బతీయడం చట్టరీత్యా నేరం అని ఎస్సై సంధ్య అన్నారు. ఏన్కూర్ మండలం, టి.ఎల్.పేట గ్రామ ప్రధాన రహదారిపై ట్రాక్టర్‌కు ఫుల్ వీల్స్ (ఇనుప చక్రాలు) అమర్చి నడపడం వల్ల రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్నట్లు గుర్తించబడింది. ఈ ఘటనకు సంబంధించి టి.ఎల్.పేట గ్రామానికి చెందిన కూచిపూడి నరసింహారావు పై ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించినందుకు సంబంధిత చట్టాల ప్రకారం ఏన్కూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందనీ తెలిపారు. ట్రాక్టర్లకు లేదా ఇతర వాహనాలకు ఫుల్ వీల్స్/ఇనుప చక్రాలు అమర్చి సీసీ రోడ్లపై నడపడం వల్ల రహదారులు తీవ్రంగా దెబ్బతింటాయి. దీని కారణంగా ప్రజా ధనం వృథా కావడంతో పాటు రహదారులపై ప్రయాణించే వాహనదారులు, ప్రజలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది.అందువల్ల ఎవరైనా ట్రాక్టర్లు లేదా ఇతర వాహనాలకు ఫుల్ వీల్స్ అమర్చి రహదారులపై నడిపి ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించినట్లయితే, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడతాయి అని ఎస్సై సంధ్య తెలిపారు.

# రాజీనామా చేయమంటే లాఠీచార్జీ చేస్తారా..?

## సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు భుక్య శివ నాయక్



**ఏన్కూరు, జూలై 21 (పీపుల్స్ డైరీ) :** నీట్ పేపర్ లికేజ్ కి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేస్తూ దేశ రాజధాని ఢిల్లీ లో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నిరుద్యోగులు - విద్యార్థు ల పైన లాఠి చార్జీ, టియ్యర్ గ్యాస్ ప్రయోగించడాన్ని ఖండిస్తు, భూక్యా శివ నాయక్ మాట్లాడుతూ గత 2 నెలల నుండి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేస్తూ, రాజ్యాగం ని చేతులో పట్టుకొని, అంబేద్కర్ ఫోటో తో దేశ వ్యాప్తంగా శాంతి యుతంగా ఆందోళన, నిరసన కార్యక్రమం చేస్తున్న నిరుద్యోగ యువత పై, నీట్ విద్యార్థుల పై లాఠి ఛార్జి చేయడం, టియ్యారు గ్యాస్ తో కాల్పులు జరపడం సిగ్గు చేటు అని, దేశభక్తి అంటే లాఠి ఛార్జి చేసి,కాల్పులు జరపాడమేనా ? అని, నరేంద్ర మోడీ విద్యార్థుల పట్ల ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్న ధర్మేంద్ర ప్రధాన్ ని భర్తరఫ్ చేయాలనీ,భారత రాజ్యాంగం పట్ల ఏ మాత్రం గౌరవశీ ఉన్న ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనీ, దేశం లో రోజు రోజు కి నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందని, నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయడం లో బీజేపీ, మోడీ ప్రభుత్వం విఫలం అయిందని, ఒక సంవత్సరంలో కోటి ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదో ప్రజలకు నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని, మోడీ కి అంబానీ, ఆధాని పట్ల ప్రేమ,భక్తి ఉన్నట్లు దేశ భవిష్యత్తు పట్ల, విద్యార్థుల పట్ల భక్తి లేదని, ఎన్ టి ఏ ను రద్దు చేయాలనీ,విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలనీ,లేకుంటే ఢిల్లీ లో రైతులు చేసిన ఉద్యమ స్ఫూర్తితో, అదే తరహా లో నిరుద్యోగ యువత, విద్యార్థులు కలిసి దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు,శివనాయక్.కేంద్ర ప్రభుత్వంపై డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు మంగన్న,రామ్ చందర్, పాపారావు, శ్రీను, లాలు ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే వేలంపాటలు నిర్వహించాలి

## వే బ్రిడ్జికి మరమ్మతులు చేయాలి - ఏఎంసి సమావేశం తీర్మానం



**ఏన్కూరు జూలై 21 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కు అనుబంధంగా ఉన్న కాంప్లెక్స్ గదులకు వెంటనే వేలంపాటలు నిర్వహించి కిరాయిలకు ఇవ్వాలని ఏఎంసి డైరెక్టర్లు కోరారు. మంగళవారం ఏఎంసి సమావేశం జరిగింది. ఈ సమావేశం పలు తీర్మానాలు చేసింది. గదుల వేలంపాటలు నిర్వహించకపోవ డం వల్ల మార్కెట్ ఆదాయం కోల్పోతున్నదని , డైరెక్టర్ల సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఏఎంసిలో ఉన్న వే బ్రిడ్జికి మరమ్మత్తులు నిర్వహించాలని, శిథిలావస్థకు చేరుతున్న గోదామును పడగొట్టాలని సమావేశం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి ఛైర్మన్ లచ్చిరాం నాయక్, కార్యదర్శి నిర్మల, డైరెక్టర్లు, ట్రేడర్లు పాల్గొన్నారు.

# ఎస్‌ఐ సస్పెండ్‌తో సీపీ చిత్రపటానికి పాలాభిషేకం



**నర్సంపేట, జూలై 21 (పీపుల్స్ డైరీ) :** ఎస్‌ఐ మహేందర్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలపై శాఖాపరంగా విచారణ చేపట్టగా, ప్రాథమికంగా ఆరోపణలకు ఆధారాలు ఉన్నట్లు అధికారులు గుర్తించిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, విధుల నిర్వహణలో నిష్పక్షపాత ధోరణి పాటించకుండా అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా వ్యవహరించడం, అమాయకులపై రౌడీషీట్లు నమోదు చేసి మానసిక ఇబ్బందులకు గురిచేయడం వంటి ఆరోపణలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీశాయని పేర్కొన్నారు. ఇకపై అయినా చట్టం ముందు అందరూ సమానులనే రాజ్యాంగ స్ఫూర్తిని పాటిస్తూ, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, నెక్కొండలో ప్రతి పౌరుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరారు. అలాగే, అవినీతి ఆరోపణలపై చర్యలు తీసుకొని ఎస్‌ఐ మహేందర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతా రెడ్డి చిత్రపటానికి నెక్కొండ మండల ప్రజలు పాలాభిషేకం చేశారు. అలాగే నెక్కొండ మండల ప్రజల తరఫున శ్వేతా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో గ్యాస్ స్టవ్ ప్రారంభం

**కేసముద్రం, జూలై 21 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వం అందించిన గ్యాస్ స్టవ్‌ను కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి కాలేరు యాదగిరి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి యాదగిరి మాట్లాడుతూ "విద్యార్థులకు సకాలంలో, పరిశుభ్రంగా, పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని,గ్యాస్ స్టవ్ వినియోగం వల్ల వంట వేగంగా పూర్త వడంతో పాటు పరిశుభ్రత, భద్రత కూడా మెరుగుపడతాయని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజశేఖర్ మాట్లాడుతూ గ్యాస్ స్టవ్ ప్రారంభం వల్ల వంట ప్రక్రియ మరింత సులభంగా, సమర్థవంతంగా సాగుతుందని, విద్యార్థులకు సమయానికి వేడి భోజనం అందించే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్ణ హరినాథ్, ఉపాధ్యాయులు గుండు సురేందర్, వీసం నర్సయ్య, వెలమాల భాస్కర్, అప్పాల నాగరాజు, మధ్యాహ్న భోజనం వండే సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో 'ఆసరా' వంచన

## అర్హుల నోళ్లు కొట్టి.. అనర్హులకు కాసుల పంపిణీ!

**నల్లబెల్లి, జూలై 20 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ప్రభుత్వం పేదలు, వృద్ధులు, వికలాంగులు మరియు ఒంటరి మహిళల జీవన భృతి కోసం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక "ఆసరా పెన్షన్" పథకం నల్లబెల్లి మండల కేంద్రంలో అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. నిజమైన లబ్ధిదారులకు అందాల్సిన పెన్షన్ సొమ్ము, కొందరు దళారుల చేతివాటం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనర్హుల పాలవుతోంది. క్షేత్రస్థాయిలో సరైన పరిశీలన లేకపోవడంతో నకిలీ సర్టిఫికెట్లతో కొందరు, తప్పుడు సమాచారంతో మరికొందరు ప్రభుత్వ ధనాన్ని కొల్లగొడుతున్నారు.

### డబ్బులిస్తే 'సదరం' సర్టిఫికెట్.. మంచిగా నడుస్తూ వికలాంగుల పెన్షన్!

మండల కేంద్రంలో వికలాంగుల పెన్షన్ల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రూ. వేలకు వేలు లంచాలు ఇస్తే చాలు, ఎలాంటి అంగవైకల్యం లేకపోయినా 'సదరం' సర్టిఫికెట్లు చేతికొస్తున్నాయి. రెండు కాళ్లు, చేతులు బాగుండి, సమాజంలో దర్జాగా తిరుగుతున్న వ్యక్తులు కూడా తాము వికలాంగులమంటూ నెలకు వేల రూపాయల వికలాంగుల పెన్షన్ పొందుతున్నారు. నిజమైన వికలాంగులు సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే, అక్రమార్కులు మాత్రం డబ్బు బలంతో పెన్షన్లు దండుకుంటున్నారు.
బీడీ కార్మికుల పెన్షన్లలోనూ తిమ్మిని బమ్మిని చేసిన వైనం బీడీలు చేస్తూ, ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్న నిజమైన పేద మహిళలకు ఈ మండలంలో పెన్షన్లు అందడం లేదు. కానీ, జీవితంలో ఎన్నడూ బీడీ ఆకును కూడా ముట్టుకోని కొందరు మహిళలు, దళారులను ఆశ్రయించి నకిలీ పీఎఫ్ నంబర్లతో బీడీ పెన్షన్లు పొందుతున్నారు. తెల్లారితే బీడీలు చుడుతూ కళ్ళు కాయలు కాచేలా శ్రమిస్తున్న కార్మికులకు దరఖాస్తులు తిరస్కరణకు గురవుతుంటే, ఏసీ రూముల్లో, మేడలపై ఉండే ధనికుల ఇళ్లల్లో బీడీ పెన్షన్లు జమ కావడం ఇక్కడి దారుణ పరిస్థితికి అద్దం పడుతోంది.

### భర్తలున్నా 'ఒంటరి మహిళ' అవతారం!

అక్రమాలు ఇక్కడితో ఆగలేదు. పెన్షన్ డబ్బుల కోసం కొందరు మహిళలు ఏకంగా తమ బంధాలనే పణంగా పెడుతున్నారు. భర్తలు బ్రతికే ఉండి, వారితో కలిసి సంసారం చేస్తున్నప్పటికీ.. అధికారుల కళ్ళు గప్పి, రికార్డుల్లో 'ఒంటరి మహిళ' అని చూపిస్తూ పెన్షన్లు పొందుతున్నారు. స్థానికంగా అందరికీ తెలిసినా, రాజకీయ సిఫార్సులు, అధికారుల మామూళ్ల నైజం వల్ల ఈ అక్రమాలు బాహాటంగానే సాగిపోతున్నాయి.

### ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి!

కళ్ళముందే పూర్తి ఆరోగ్యంతో, ఎటువంటి అంగవైకల్యం లేని వ్యక్తులు అక్రమ మార్గాల్లో వికలాంగుల పెన్షన్లు పొందుతుంటే... నిజమైన అర్హులైన వృద్ధులు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు పెన్షన్ కోసం ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగలేక అలసిపోవడం తీవ్ర విచారకరం మరియు అన్యాయం. సమాజంలో అత్యంత పేదలు, అవసరంలో ఉన్నవారికి ఆసరాగా నిలవాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, దళారులు మరియు బాధ్యతారాహిత్యంతో వ్యవహరించే కొందరు అధికారుల వల్ల పక్కదారి పడుతున్నాయి. నకిలీ మెడికల్/సదరమ్ సర్టిఫికెట్లతో లబ్ధి పొందుతున్న అనర్హులపై అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

### సమగ్ర విచారణ జరపాలి : ప్రజల డిమాండ్

నల్లబెల్లి మండల కేంద్రంలో జరుగుతున్న ఈ ఆసరా పెన్షన్ల అక్రమాలపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు ప్రత్యేక విచారణ జరపాలని స్థానిక ప్రజలు, మేధావులు డిమాండ్ చేస్తున్నారు. ప్రతి పెన్షన్ ఐడీని క్షేత్రస్థాయిలో భౌతికంగా తనిఖీ చేయాలని, అర్హులకు న్యాయం చేసి అనర్హులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్న దళారుల ఆట కట్టించకపోతే బాధితుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# జాతీయ క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన

**నర్సంపేట, జూలై 21 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంపై సమావేశం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా. లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డా. బ్లెస్సీ ఈస్టర్ వరంగల్ జిల్లా ఏంటి ఈ పి ప్రోగ్రామ్ అధికారి డా. అరుణ్ జోషితో పాటు కళాశాల లోని అన్ని విభాగాల అధిపతులు హాజరయ్యారు. ఈ సమావేశంలో టి.బి. ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మెడికల్ విద్యార్థులను నిక్షయ్ మిత్రలుగా నియమించి నిక్షయ్ మిత్ర మొబైల్ యాప్ ద్వారా ప్రతి పదిమంది టి.బి రోగులకు ఒక నిక్షయ్ మిత్ర చొప్పున అవగాహన కల్పించాలని నిర్ణయించారు సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ ని కళాశాలలో ఒక మొబైల్ ఎక్స్-రే యూనిట్ ఏర్పాటు చేయవల్సిందిగా కోరారు దానికి వారు సానుకూలంగా స్పందించారు. త్వరగా వ్యాధిని గుర్తించండి త్వరగా చికిత్స పొందండి అనే నినాదంతో సమావేశాన్ని ముగించారు. సమావేశంలో వైద్య కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.లక్ష్మీ నారాయణ , ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరింటెండెంట్ డా.దామోదరీబాయి , వైస్ ప్రిన్సిపాల్ డా. శ్రీదేవి , డా. పూనమ్ కూమార్ జా ,డా.చంద్ర శేఖర్, డా. సుజాత , డా. ఉషారాణి , డా. ఉమర్ పాష , యన్.పద్మ జా, టి.విజయ్ కూమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com